ప్రజాశక్తి

శుక్రవారం 5 ఏప్రిల్ 2024

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

కూటమిలో కల్లోలం



ఎంపీ సీట్లపై టిడిపి, బిజెపి అంతర్యుద్ధం

శ్రీభరత్‌కు పనిచేయకుండా అనకాపల్లిపై కమలం దృష్టి

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి

టిడిపి, జనసేన, బిజెపి కూటమిలో కల్లోలం వీడలేదు. సీట్ల కేటాయింపులో బిజెపి, టిడిపిలో అంతర్యుద్ధం తొలగిపోలేదు. జనసేనకు అనకాపల్లి, పెందుర్తి, యలమంచిలి, దక్షిణ నియోజకవర్గాల కేటాయింపుపై టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తల్లో అసంతృప్తి చల్లారకముందే, విశాఖపట్నం ఎంపీ నియోజకవర్గం టిడిపి తీసుకోవడాన్ని నిరసిస్తూ బిజెపి వీధికెక్కింది. విశాఖపట్నం ఎంపీ స్థానంపై ఆశపెట్టుకున్న బిజెపికి ఆ సీటు ఇవ్వకపోవడంతో భంగపడినట్లయింది. విశాఖపట్నం నుంచి పోటీచేయాలని ఉత్సుకత చూపిన జివిఎల్ నరసింహారావును తప్పించి, సిఎం రమేష్‌ను టిడిపి అధినేత చంద్రబాబు తెరమీదకు తెచ్చినట్లు సమాచారం. సిఎం రమేష్‌కు విశాఖపట్నం ఎంపీ టికెట్ కేటాయిస్తే, ఈ స్థానం బిజెపికి ఇవ్వడానికి చంద్రబాబు సిద్ధపడ్డారని, ఇందుకు బిజెపి సుముఖంగా లేకపోవడంతో అనకాపల్లి ఎంపీ నియోజకవర్గం బిజెపికి కేటాయించి రమేష్‌కు టిక్కెట్ ఇచ్చేలా చంద్రబాబు బిజెపి అధినాయకత్వాన్ని ఒప్పించినట్లు తెలుస్తోంది.

ఈ అసంతృప్తి తలనొప్పులు కొనసాగుతుండగానే, తాజాగా విశాఖపట్నం ఎంపీ టికెట్ బిజెపికి కేటాయించాలని కార్యకర్తలు ఆందోళన చేయడంతో పాటు ఆ పార్టీ జాతీయ అధ్యక్షునికి లేఖ రాశారు. బిజెపికి సీటు ఇవ్వకపోతే పార్టీ తరుపున పోటీ చేసేలా అనుమతించాలని స్థానిక నేతలు కోరుతున్నట్లు సమాచారం. ఈ అసంతృప్తుల నేపథ్యంలో విశాఖపట్నం టిడిపి ఎంపీ అభ్యర్థి శ్రీభరత్‌కు మద్దతుగా పనిచేయడానికి బిజెపి స్థానిక నాయకత్వం ఇష్టపడ్డంలేదని, అనకాపల్లి బిజెపి అభ్యర్థి సిఎం రమేష్‌కు మద్దతుగా పనిచేయడానికి వీరంతా సిద్ధపడుతున్నారని తెలుస్తోంది. శ్రీభరత్‌కు బిజెపి పనిచేయకపోతే, అనకాపల్లి బిజెపి ఎంపీ అభ్యర్థికి టిడిపి నాయకత్వం పనిచేసే అవకాశం కన్పించడంలేదు. అనకాపల్లి ఎంపీ సీటును బిజెపికి కేటాయించడాన్ని జీర్ణించుకోలేని టిడిపి నాయకులు రమేష్‌కు పనిచేసే పరిస్థితి లేదు. ఈ నియోజకవర్గంలో పూర్తిగా టిడిపి కేడర్‌పై ఆధారపడి బిజెపి పనిచేయాల్సిరావడంతో విశాఖపట్నం జిల్లాకు చెందిన బిజెపి నాయకులు కొందరిని అనకాపల్లి ఎంపీ నియోజకవర్గంలో పనిచేయడానికి కేటాయిస్తున్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన రెండువేల మందికిపైగా రమేష్ కోసం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్నారు. ఎన్నికల్లో ఓటర్లను ఆకర్షించడానికి వివిధ మార్గాల్లో వారి దగ్గరకు చేరుకొనే పని వీరు చేస్తున్నారు. టిడిపి, జనసేన మనస్ఫూర్తిగా పనిచేయదన్న అపనమ్మకంతో సిఎం రమేష్ బయట నుంచి తీసుకొచ్చిన వారితో ప్రచారం చేయిస్తున్నారు.

నిష్పక్షపాతంగా ఎన్నికల ప్రక్రియ

రాజకీయ ప్రతినిధుల సమావేశంలో విశాఖ ఎన్నికల అధికారి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో నిష్పక్షపాతంగా వ్యవహరిస్తున్నామని, ప్రవర్తనా నియమావళి అమల్లో అప్రమత్తంగా ఉంటున్నామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ఎ.మల్లికార్జున తెలిపారు. కోడ్ ఉల్లంఘనకు పాల్పడిన ఘటనల్లో పలువురిపై చర్యలు తీసుకున్నామని గుర్తు చేశారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ మీటింగ్ హాలులో గురువారం సమావేశం నిర్వహించారు. ఓటు నమోదు ప్రక్రియ, కోడ్ అమలు, ర్యాండమైజేషన్, కేసుల నమోదు తదితర అంశాలపై చర్చించారు. కోడ్ ఉల్లంఘనకు పాల్పడిన వారు ఎంతటి వారైనా చర్యలు తీసుకోవటంలో ఉపేక్షించేది లేదని కలెక్టర్ స్పష్టంచేశారు. ఇప్పటి వరకు జిల్లాలో 37 మంది ఉద్యోగులపై చర్యలు తీసుకున్నామని, వారిలో 30 మంది వాలంటీర్లు, ఇద్దరు అవుట్ సోర్సింగ్, ఐదుగురు ఒప్పంద ఉద్యోగులు ఉన్నారని పేర్కొన్నారు. కోడ్ ఉల్లంఘనకు పాల్పడిన రాజకీయ పార్టీలకు చెందిన వ్యక్తులపై కూడా చర్యలు తీసుకున్నామని, కేసులు నమోదు చేశామని వెల్లడించారు. సివిజిల్ యాప్ ద్వారా నమోదైన 228 ఫిర్యాదులకు గాను 170కి 100 నిమిషాల్లోపు చర్యలు తీసుకున్నామని వివరించారు. మిగిలినవి సాధారణ ఫిర్యాదులని తెలిపారు. రూ.2.52 కోట్ల విలువ గల సామగ్రి, నగదును స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.

రాజకీయ నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి

జిల్లాలో ఏప్రిల్ 4వ తేదీ నాటికి 19,87,222 మంది ఓటర్లు ఉన్నారని, వారందరికీ ఈ నెల 29 నుంచి ఓటర్ గైడ్, వివరాలతో కూడిన ఓటరు స్లిప్పులను అందజేస్తామని తెలిపారు. వికలాంగులు, హోం ఓటింగ్ విధివిధానాలపై అవహన కల్పిస్తూ వారికి కూడా ప్రత్యేక గైడ్ అందిస్తామని పేర్కొన్నారు. ఏప్రిల్ 14వ తేదీ వరకు కొత్తగా ఓటు నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని, ఈ అవకాశాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో భాగంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు పలు అంశాలపై ప్రశ్నలు లేవనెత్తారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్‌కుమార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం

▶ వార్త మెయిన్‌లో..

కేజ్రీవాల్ అరెస్ట్‌కు నిరసనగా ర్యాలీ

▶ వార్త 2లో..

10న కిరండూల్ రైళ్లు రద్దు

▶ వార్త 2లో..

తాగునీటి ప్రత్యేక సెల్ మొబైల్ నెంబరు మార్పు

▶ వార్త 8లో..

కెజిహెచ్‌లో చిన్నపిల్లల వార్డు పునః ప్రారంభం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : కింగ్ జార్జి ఆసుపత్రిలో ఆధునికీకరణ పనులు పూర్తయిన చిన్నపిల్లల ఐసియు వార్డును ఎన్నికల నియమావళి అనుసరించి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున గురువారం పున్నప్రారంభించి అందుబాటులోకి తీసుకొచ్చారు. చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో రూ.80 లక్షలతో దీనిని నిర్మించారు. ఇందులో సిఎస్ఆర్ నిధులు రూ.40 లక్షలు, కెజిహెచ్ హెచ్‌డిఎస్ రూ.20 లక్షలు, ఎఎంసి నిధులు రూ.20 లక్షలతో చిన్నపిల్లల విభాగంలో ఐసియు, పూర్తి స్థాయి వెంటిలేటర్లు, ఎసి, అధునాతన ఉపకరణాలు సమకూర్చి కార్పొరేట్ ఆసుపత్రి రీతిలో ఆధునికీకరణ పనులు చేపట్టారు. కార్డియాలజీ సిటివిఎస్ విభాగంలో రూ.25 లక్షల నిధులతో గుండె శస్త్రచికిత్స ఐసియు, వార్డుల ఆధునికీకరణ, రూ.15 లక్షలతో గైనిక్, ఫ్యామిలీ ప్లానింగ్ విభాగ అనుసంధాన వారది (ర్యాంప్) పనులు పూర్తి అయిన సంధర్భంగా ఆయా విభాగాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో కెజిహెచ్ సూపరింటెండెంట్, ఎఎంసి ప్రిన్సిపల్, చిన్నపిల్లల వార్డు విభాగాధిపతులు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆధునికీకరించిన చిన్న పిల్లల వార్డును ప్రారంభిస్తున్న కలెక్టర్ మల్లికార్జున

పారిజాత పర్వం చిత్ర బృందం సందడి

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : ప్రేక్షకులకు మంచి వినోదం పంచనున్న క్రైమ్ కామెడీ చిత్రం పారిజాత పర్వం సినిమా ప్రపంచ వ్యాప్తంగా ఈ నెల 19వ తేదీన విడుదల చేయనున్నట్లు నిర్మాత వనమాలి క్రియేషన్స్ పద్మ తెలిపారు. ఈ చిత్రం ప్రమోషన్ సందర్భంగా గురువారం నగరంలోని సిరిపురం జంక్షన్ వద్ద గల వివాన్ హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రెగ్యులర్ చిత్రాలకు భిన్నంగా పారిజాతపర్వం నిర్మించామని, తప్పకుండా ప్రేక్షకుల ఆదరాభిమానాలు చూరగుంటామని తెలిపారు. ప్రముఖ నటుడు సునీల్, శ్రద్ధాదాస్, ప్రధాన పాత్రల్లో సంతోష్ కంభంపాటి దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా ఆధ్యంతం ప్రేక్షకులకు మంచి వినోదం, ఆహ్లాదం, ఆనందం కలిగిస్తుందని చెప్పారు. ఈ చిత్రంలో చైతన్య రావు మదాది, మాలవిక సతేషన్, వైవా హర్ష , శ్రీకాంత్ అయ్యంగర్ నటించారన్నారు. సినిమా డైరెక్టర్ సంతోష్ మాట్లాడుతూ, ఇది కిడ్నాప్ డ్రామా కథనంతో కూడిన సినిమా అన్నారు. హీరోయిన్ శ్రద్ధాదాస్ మాట్లాడుతూ, పారిజాత పర్వం టైటిల్ ఆసక్తికరమైనదని, నటనకు ఆస్కారం ఉన్న పాత్ర అని తెలిపారు. హీరో చైతన్యరావు మదాది మాట్లాడుతూ, విశాఖ తనకు ఎంతో ఇష్టమైన నగరమన్నారు. నటుడు వైవా హర్ష మాట్లాడుతూ, తమ చిత్ర యూనిట్ తిరుపతి, విశాఖ సహా అన్ని జిల్లాల్లో ప్రమోషన్ చేస్తున్నామన్నారు. విశాఖలో మంచి టాక్ వస్తే సినిమా ఘన విజయం సాధించినట్టే భావిస్తామన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న పారిజాతపర్వం చిత్ర యూనిట్ సభ్యులు

కేజ్రీవాల్ అరెస్టుకు నిరసనగా ర్యాలీ

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : ఆమ్ ఆద్మీ పార్టీ అధ్యక్షుడు కేజ్రీవాల్ అరెస్టుకు నిరసనగా ఇండియా కూటమి, భారత్ బచావో, ప్రజా సంఘాల ఆధ్వర్యాన ఎల్ఐసి సమీపంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి జివిఎంసి గాంధీ విగ్రహం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు శీర రమేష్‌కుమార్, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్యనారాయణమూర్తి, ఆప్ మహిళా అధ్యక్షులు డాక్టర్ సీతల్ మదన్ మాట్లాడుతూ, ప్రతిపక్ష పార్టీలపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఎలక్టోరల్ బాండ్ల అంశం బయటకు రాగానే, దాని నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారన్నారు. ప్రమాదపుటంచులలో ఉన్న ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతి పౌరుడూ మరో స్వాతంత్య్ర సమరానికి సిద్ధపడాలని పిలుపునిచ్చారు. కేజ్రీవాల్, హేమంత్ సోరెన్‌ల అరెస్టులకు నిరసనగా ఢిల్లీతో పాటు దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు.

నిరసన ర్యాలీలో పాల్గొన్న ఇండియా కూటమి నాయకులు

33వ వార్డులో వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రచారం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ గురువారం 33వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు గాజు గ్లాసు గుర్తుపై, ఎంపీ అభ్యర్థి శ్రీభరత్‌కు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. స్థానిక సమస్యలనడిగి తెలుసుకున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇప్పటి వరకు పరిష్కారం కానీ, ఎటువంటి సమస్య అయినా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో 33 వార్డు కార్పొరేటర్ భీశెట్టి వసంతలక్ష్మి, జనసేన వార్డు అధ్యక్షులు ఆకుల రాజు, టిడిపి వార్డు అధ్యక్షులు బంటుపల్లి సూర్యనారాయణ, శివప్రసాద్‌రెడ్డి, జికె తదితరులు పాల్గొన్నారు.

అత్యధికంగా ఓలా ఎలక్ట్రిక్ రిజిస్ట్రేషన్లు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : ద్విచక్ర వాహన అమ్మకాల్లో ఓలా ఎలక్ట్రిక్ మార్చి నెలలో 9 శాతానికి చేరుకున్నాయని, 53 వేల రిజిస్ట్రేషన్లు నమోదు అయ్యాయని సంస్థ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ అన్షుల్ కండేల్వాల్ తెలిపారు. నగరంలోని ఒక హోటల్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, 53 వేల రిజిస్ట్రేషన్ల సంఖ్య దాటడం, 2024 ఆర్థిక సంవత్సరానికి ఇంతకు మించిన ముగింపు ఉండేది కాదని పేర్కొన్నారు. ఈవీల స్వీకరణకు అన్ని అడ్డంకులను అధిగమించే ప్రయత్నంలో తమ సంస్థ వాహనాల సేవలు, చార్జింగ్ నెట్‌వర్క్, బ్యాటరీ వారంటీ ఇస్తున్నట్లు తెలిపారు.

నిరాశ్రయులకు ఓటర్ గుర్తింపు కార్డులు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : ఎయుటిడి జివిఎంసి భీం నగర్‌షెల్టర్లో ఎలాంటి గుర్తింపు కార్డులు లేని నిరాశ్రయులు 42 మందికి జిల్లా న్యాయ సేవాసదన్ కార్యదర్శి, సివిల్ జడ్జి ఎం.వెంకట శేషమ్మ ఓటర్ గుర్తింపు కార్డులు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఓటు హక్కు స్వేచ్ఛగా ఉపయోగించుకోవాలని చెప్పారు. ఏ ఒక్క పార్టీ, వ్యక్తులు, షెల్టర్ నిర్వాహకులు ఒత్తిడి పెట్టినా ఓటు హక్కు దుర్వినియోగం చేయవద్దన్నారు. అలాంటివి జరిగినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గత 10 సంవత్సరాలుగా డిఎల్ఎస్ఎ సహకారంతో అన్ని రకాల హక్కులు కల్పించగలుగుతున్నామని, ఎయుటిడి కార్యదర్శి ప్రగడ వాసు అందిస్తున్న సహకారానికి ధన్యవాదాలు తెలిపారు. యుసిడి డిపిఒ ఫణిరాం మాట్లాడుతూ, జివిఎంసి అందిస్తున్న వాటా నిధుల వివరాలను వెల్లడించారు.

16న జెఇఇ 2025 ఎర్లీ లీడ్ ఎగ్జామ్

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : జెఇఇ 2025 పరీక్షకు ప్రిపేరయ్యే విద్యార్థుల కోసం ఎర్లీ లీడ్ ఎగ్జామ్‌ను నిర్వహిస్తున్నట్లు ఫిట్జీ ప్రతినిధి ఆర్ఎల్ త్రిఖా తెలిపారు. సిరిపురంలోని ఫిట్జీ ఇనిస్టిట్యూట్‌లో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జెఇఇ 2024లో ఐఐటి చదువాలనే లక్ష్యాన్ని కోల్పోయిన అభ్యర్థుల కోసం జెఇఇ-2025లో మెరుగైన ప్రదర్శన కనబరిచేలా "ఎర్లీ లీడ్ ఎగ్జామ్"ను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఐఐటి, టాప్ ఎన్ఐటి, ఇతర ప్రతిష్టాత్మకమైన ఇన్‌స్టిట్యూట్‌లలో చదువుకోవాలనుకునే విద్యార్థులకు ఈ ఎగ్జామ్ చాలా కీలకమన్నారు. ఈ పరీక్ష విద్యార్థులకు వారి కాన్సెప్ట్ వారీగా పనితీరు, ప్రిపరేషన్‌లో ఉన్న అంతరాన్ని విశ్లేషిస్తుందని తెలిపారు. పరీక్ష కోసం ఈ నెల 14వ తేదీలోగా పేర్లు నమోదుచేసుకోవాలని తెలిపారు. విద్యార్థులు వెబ్‌సైట్ https://admissiontest.fiitjee.com/earlylead లేదా ఆఫ్‌లైన్‌లో ఏదైనా ఫిట్జీ కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు.

ఎన్నికల విధులు, శిక్షణకు తప్పక హాజరుకావాలి

జిల్లా కలెక్టర్ మల్లికార్జున

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : ఎన్నికల విధులకు, శిక్షణ సదస్సులకు అధికారులు, సిబ్బంది తప్పకుండా హాజరుకావాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ఎ.మల్లికార్జున ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్, ఎన్ఐసి అధికారులతో కలిసి కలెక్టరేట్ విసి హాలు నుంచి గురువారం డిజిటల్ ప్రక్రియలో పిఒ, ఎపిఒ, ఒపిఒలకు ఆయన ర్యాండమైజేషన్ ప్రక్రియను ప్రారంభించారు. ఈ క్రమంలో అక్కడ అధికారులకు జిల్లా కలెక్టర్ మార్గదర్శకాలు జారీ చేశారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా ఆయా నియోజకవర్గాలకు అధికారులను, సిబ్బందిని కేటాయించాలని సూచించారు. సంబంధిత ఆర్డర్ కాపీలను, పోస్టల్ బ్యాలెట్ వినియోగం నిమిత్తం ఫారం-12 పత్రాలను అందజేయాలని చెప్పారు. ఈ నెల 10, 12వ తేదీల్లో జరిగే శిక్షణ సదస్సుకు అందరూ విధిగా హాజరు కావాల్సిందేనని స్పష్టంచేశారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అన్ని నియోజకవర్గాల్లో విధులు నిర్వహించాల్సిన పిఒ, ఎపిఒ, ఒపిఒ కేటగిరీలకు సంబంధించిన సుమారు 13,500 మందికి ఎన్ఐసి అధికారులు గురువారం తొలి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను పాటిస్తూ సిబ్బందిని కేటాయించారు. జిల్లా వ్యాప్తంగా 7 కేంద్రాల్లో శిక్షణ కార్యక్రమాలకు సమగ్ర ఏర్పాట్లుచేశారు.

10న కిరండూల్ రైల్లు రద్దు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : వాల్తేర్ డివిజన్ పరిధి కెకె లైన్‌లో బొర్రాగుహలు-కరకవలస మధ్య వంతెన పునర్నిర్మాణ పనుల కోసం ఈ నెల 10వ తేదీన 08551 విశాఖపట్నం-కిరండూల్, 08552 కిరండూల్-విశాఖపట్నం రైళ్లను రద్దు చేస్తున్నట్లు రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

కిరండూల్ రైలుకు అదనపు ఎసి కోచ్

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : అరకు, జగదల్‌పూర్ దిశలకు ప్రయాణానికి పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా విశాఖపట్నం-కిరండూల్ ప్యాసింజర్ రైలు (08551) కిరండూల్-విశాఖపట్నం ప్యాసింజర్ రైలు (08552)కు అదనపు ఎసి కోచ్ పెంచాలని వాల్తేరు డివిజన్ నిర్ణయించింది. ఏప్రిల్ నుంచి జూన్ వరకు ఒక 3వ తరగతి ఏసీ ఎకానమీ కోచ్‌ను అదనంగా జతచేయనున్నారు. ఈ క్రమంలో విశాఖపట్నం- కిరండూల్ రైలుకు ఈ నెల 8 నుంచి జూన్ 30వ తేదీ వరకు, కిరండూల్-విశాఖపట్నం ప్యాసింజర్ రైలుకు ఈ నెల 9 నుంచి జులై 1వ తేదీ వరకు ఈ కోచ్‌ను అదనంగా జతచేయనున్నారు.

'టిడిపిలో పరదేశి యాదవ్‌కు పదవి లేదు'

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : దక్షిణ నియోజకవర్గంలోని బొట్ట పరదేశి యాదవ్‌ను టిడిపి రాష్ట్ర బిసి సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి పదవిలో నియమించినట్లు తమకు ఎటువంటి సమాచారం లేదని పార్టీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ ఒక ప్రకటనలో తెలిపారు. అందువల్ల ఆయనకు పదవి ఇచ్చినట్లు ధ్రువీకరించబడ లేదని పేర్కొన్నారు.

ఓల్డ్ టౌన్ ఆధునికీకరణే ధ్యేయం

ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : దక్షిణ నియోజకవర్గంలోని ఓల్డ్ టౌన్ ప్రాంతాన్ని ఆధునికీకరించడమే తన లక్ష్యమని నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. జివిఎంసి 34వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం కొబ్బరి తోట వద్ద ఎన్నికల ప్రచార ప్రారంభమై ఆయా ప్రాంతాలలో గడపగడపకు వెళ్లి ప్రజలను పలకరిస్తూ అభివాదం చేస్తూ ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ పుట్టి పెరిగిన తనకు పేదల కష్టం, పాత పట్టణం చెందాల్సిన అభివృద్ధి, కాలుష్యం తదితర సమస్యలపై పూర్తి అవగాహన ఉందన్నారు. పేదలు ఆర్థిక అభివృద్ధి, పాతపట్నం ఆధునీకరణ చేయడం జగనన్న ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో 34వ వార్డు కార్పొరేటర్ తోట పద్మావతి, వైసిపి నాయకులు లింగాల శ్రీను, లండా రమణ తదితరులు పాల్గొన్నారు.

34వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న వాసుపల్లి గణేష్‌కుమార్

సెబ్ అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : విశాఖపట్నంలోకి మద్యం, నగదు అక్రమ రవాణాను అరికట్టడంలో భాగంగా సెబ్ పోలీసులు నిరంతర తనిఖీలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణాను ఆపేందుకు డాగ్ స్క్వాడ్‌లతో ఆర్‌టిసి కాంప్లెక్స్‌లో పోలీసులతో కలిసి సెబ్ అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ సుబ్బారావు తనిఖీలు నిర్వహించారు.

IN THE HON'BLE COURT OF THE VI ADDL. SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
E.P. 69/2019 in O.S. 1068/2013

Between:
Smt. Sunkari Lakshmi . . . Decree Holder
And:
Marna Murali Krishna
. . . Judgement Debtors

వేలం ప్రకటన

పై నెంబరు అమలు పిటిషన్‌లో డిక్రీ బాకీ + వడ్డీ మరియు ఖర్చులు రాబట్టు నిమిత్తం పై తెలిపిన జడ్జిమెంట్ డెటారు యొక్క ఈక్రింది షెడ్యూలు ఆస్తిని తేది:25-04-2024న వేలం వేయుటకు మహారాజశ్రీ కోర్టు వారు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కావున వేలం తేది: 25-04-2024న ఉదయం గం. 10-30 ని॥ల నుండి సా॥ గం. 5.00 మధ్య సమయంలో వేలం వేయుదురు. సదరు వేలంపాటలో పాల్గొన దలిచిన ఆసక్తి గల వారు పై తేదీన పై తెలిపిన శ్రీకోర్టు వారి ఎదుట హాజరై వేలం షరతులకు లోబడి పాడుకొనవచ్చునని ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడమైనది.

SCHEDULE OF PROPERTY

R.C.C.Slabbed house bearing D.No.5-2/3, in an extent of 110 Sq. Yards covered by S.No. 168/2, situated at Venkatapuram Village, Gopalapatnam, Sub-Registry, Visakhapatnam, within the limits of Greater Visakhapatnam Municipal Corporation, and Bounded by
East : Site of Gorle Appala Naidu
South : Site of Malla Nooka Raju
West : Remaining site of Defendent
North : 30 Feet Road
DHR Value : Rs. 5,00,000/-
Amin Value : Rs. 4,50,000/-
JDR Value : Not Furnished
M.A.PRASAD (BAJI NAIDU)
A.RAMAKRISHNA
Advocates, Gopalapatnam
Visakhapatnam. Cell : 9246673639

IN THE HON'BLE COURT OF THE SENIOR CIVIL JUDGE AT: CHODAVARAM
O.S.21/2023

Between:
Sri Saka Veera Nagendra Prasad
...Plaintiff
And:
Sri Burra Narasinga Rao
...Defendant

SUMMONS

To, The Defendant:
Sri Burra Narasinga Rao,
S/o. B. Chakradhara Rao,
R/at D.No.50-73-37,
1st Floor, Main Road,
Seethammapeta,
Visakhapatnam-530016.

The above-named plaintiff has filed the above numbered suit against the defendant for specific performance of Agreement and for other reliefs and the matter coming for your appearance and stands posted to **24-04-2024**, on that day you are personally or through Advocate attend before the above said Hon'ble Court at **10:30 A.M** failing which the matter will be decided against you by the Hon'ble Court under the Court of law.

LANKA SRINIVAS KUMAR,
Advocate
Visakhapatnam,
Cell: 98481 99706.

మహారాజశ్రీ విశాఖపట్నం నాల్గవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.A. 30/2023 E.P. 62/2022
O.S. 2016/2014

బిట్వీన్:
పాయసం హరిబాబు ...పిటీషనరు
అండ్:
బేత శ్రీనివాసరావు ...రెస్పాండెంటు

నోటీసు

టు:
రెస్పాండెంట్: బేత శ్రీనివాసరావు
తండ్రి జగ్గారావు, గొల్డెన్ జూబ్లీ హాస్పటల్, V.P.T., విశాఖపట్నం.

పై నెంబరు కేసులో **Section 5 of Limitation Act** పిటిషనులో సదరు రెస్పాండెంటుకి ఎన్ని సార్లు సదరు కోర్టు నుండి సమన్సు పంపినను సర్వ కానందున సదరు రెస్పాండెంటు సదరు కోర్టుకు హాజరు కొరకు తే.29-04-2024ది ఉదయం 10-30 గంటలకు వాయిదా వేసియున్నారు. కావున మీకు ఎటువంటి అభ్యంతరములు వున్నను మీ లాయరు ద్వారా కాని, స్వయంగా గానీ, పై తేదీన హాజరై మీ ఆక్షేపణలను తెలుపవలసినదిగా కోరడమైనది. లేనిచో మీ పరోక్షంగా తీర్మానించబడును.

(As per Order of the Hon'ble Court)
ఎస్.నరసింగరావు, అడ్వకేట్స్
డో.నెం.27-19-10/4, గాజులవీధి, పౌదర రోడ్డు, విశాఖపట్నం.

మహారాజశ్రీ విశాఖపట్నం నాల్గవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.A. 31/2023 E.P. 62/2022
O.S. 2016/2014

బిట్వీన్:
పాయసం హరిబాబు . . . పిటీషనరు
అండ్:
బేత శ్రీనివాసరావు . . . రెస్పాండెంటు

నోటీసు

టు:
రెస్పాండెంట్ : బేత శ్రీనివాసరావు
తండ్రి జగ్గారావు, గొల్డెన్ జూబ్లీ హాస్పటల్, V.P.T., విశాఖపట్నం.

పై నెంబరు గల కేసులో **Restoration for Dismiss for Default Order** పిటిషనులో సదరు రెస్పాండెంటుకి ఎన్ని సార్లు సదరు కోర్టు నుండి సమన్సు పంపినను సర్వ కానందున సదరు రెస్పాండెంటు సదరు కోర్టుకు హాజరు కొరకు తే.29-04-2024ది ఉదయం 10-30 గంటలకు వాయిదా వేసియున్నారు. కావున మీకు ఎటువంటి అభ్యంతరములు వున్నను మీ లాయరు ద్వారా కాని, స్వయంగా గానీ, పై తేదీన హాజరై మీ ఆక్షేపణలను తెలుపవలసినదిగా కోరడమైనది. లేనిచో మీ పరోక్షంగా తీర్మానించబడును.

(As per Order of the Hon'ble Court)
ఎస్.నరసింగరావు, అడ్వకేట్స్
డో.నెం.27-19-10/4, గాజులవీధి, పౌదర రోడ్డు, విశాఖపట్నం.

BEFORE THE HONOURABLE DISTRICT REGISTRAR OF CHITS/ARBITRATOR AT SRIKAKULAM.
ACP No.122/2023

BETWEEN:
M/s Vajrankura Chit Funds Private Limited, represented by its Authorized person, by name, Mr. Md. Gouse Mohiuddin.
...DISPUTANT/ CLAIMANT
AND: **Rella Neelima and Others**
...OPPOSITE PARTIES

To,
OPP-5: Mr. Rella Bala Krishna, S/o R. Rudrayya Occ:- Business. R/o. D.No. 48-5-46, Sri Nagar, Behind:- Rama Talkies, Akkayyapalem, Vishakapatnam-530016

Please take notice that the above named disputant filed the above Arbitration Claim Petition against you for recovery of claim amount, and the above matter is stands posted to **26-04-2024** for your appearance, and you are to appear on aforesaid date before the Deputy Registrar of chits, Srikakulam at about **10.30 a.m** in person or through pleader, otherwise the above matter will decide against you.
(By Order of the Deputy Registrar of Chits)

SAKALABHAKTULA SAIKISHORE
Advocate for Disputant,
Srikakulam,
Cell: 9493659846.

శాంతియుత ఎన్నికల నిర్వహణకు చర్యలు

• ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్‌డిఒ భాస్కర రెడ్డి

ప్రజాశక్తి- భీమునిపట్నం : భీమిలి అసెంబ్లీ నియోజకవర్గంలో వచ్చేనెల 13న నిర్వహించే సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, భీమిలి ఆర్‌డిఒ ఎస్ భాస్కరరెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రకటన వెలువడిన నేపథ్యంలో నియోజకవర్గంలోని పరిస్థితులపై 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ, ఎన్నికలు సజావుగా, శాంతియుతంగా నిర్వహించేందుకు ప్రజలు, అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఎన్నికల నియమావళి పగడ్బందీగా అమలుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే ఎవరైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.

348 పోలింగ్ కేంద్రాలు.. 3,56,758 మంది ఓటర్లు

భీమిలి నియోజకవర్గం పరిధిలో భీమిలి, ఆనందపురం, పద్మనాభం, విశాఖ రూరల్ మండలాలు ఉన్నాయి. మొత్తంగా 348 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. నియోజకవర్గంలో మొత్తంగా 3,56,758 మంది ఓటర్లుంటే, వీరిలో 1,81,740 మంది మహిళలు, 1,75,003మంది పురుషులు, 15మంది ఇతరులున్నారు.

మండలాల వారీగా పరిశీలిస్తే పద్మనాభం మండలంలో 41, 893 మంది, ఆనందపురంలో 50,949 మంది, భీమిలిలో 1,01019 మంది, విశాఖ రూరల్ మండలంలో 1,62,893 మంది ఓటర్లు ఉన్నారు. పద్మనాభం మండలంలో 1 నుంచి 45, ఆనందపురంలో 46-102, భీమిలిలో 103-207, విశాఖ రూరల్ మండలం లో 208-348 వరకు పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి.

ఎస్.భాస్కరరెడ్డి, ఆర్‌డిఒ, భీమిలి ఎన్నికల రిటర్నింగ్ అధికారి

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా

భీమిలి నియోజకవర్గంలో గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచుతామని ఇఆర్‌ఒ భాస్కరరెడ్డి వెల్లడించారు. ఆయా కేంద్రాల్లో వీడియో చిత్రీకరణతోపాటు పటిష్ట పోలీస్ బందోబస్తు కల్పిస్తామన్నారు.

ముందస్తు అనుమతులు తప్పనిసరి

రాజకీయ పార్టీల సభలు, సమావేశాల నిర్వహణకు ముందుగా అనుమతులు తీసుకోవాలని సూచించారు. సువిధ యాప్ ద్వారా కూడా అనుమతులు తీసుకోవచ్చని సూచించారు.. పార్టీ అభ్యర్థుల ఖర్చుపై నిరంతర నిఘా ఉంటుందన్నారు.

వృద్ధులు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయం

తాజా ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాలకు రాలేని 85ఏళ్లుదాటిన వద్ధులు, వికలాంగ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఎన్నికల సంఘం ప్రత్యేక సంస్కరణలు తీసుకొచ్చింది. ఇందులో భాగంగా వారు ఇంటివద్ద నుంచే ఓటు వేసుకునేలా ప్రత్యేక సౌకర్యాన్ని కల్పించింది. ఈమేరకు భీమిలి నియోజకవర్గంలో 85 ఏళ్ళు పైబడిన వృద్ధులు 1808 మంది, వికలాంగులు 3,769 మంది ఓటర్లు ఉన్నారన్నారు. వీరు ముందుగా దరఖాస్తు చేసుకుంటే పోస్టల్ బ్యాలెట్ తరహా ఓటింగ్ సదుపాయం కల్పిస్తామన్నారు.

25వరకు కొత్త ఓటర్ల నమోదుకు అవకాశం

కొత్త ఓటర్ల నమోదుకు నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ అయిన ఈ నెల 25 వరకు అవకాశం ఉందని ఈఆర్‌ఒ భాస్కరరెడ్డి తెలిపారు. ముందుగా ఓటర్లందరూ తమ పేర్లు జాబితాలో ఉన్నదీ లేనిదీ సరిచూసుకోవాలని, లేకుంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై ఫిర్యాదు చేయొచ్చు

ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే చట్టప్రకారం కఠినచర్యలు తీసుకుంటామన్నారు. . ఎన్నికల ప్రచార సరళిని నిశితంగా పరిశీలిస్తామన్నారు. ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదులను నేషనల్ గ్రీవెన్స్ సర్వీస్ పోర్టల్ (ఎన్‌జిఎస్‌పి)లో చేయొచ్చన్నారు. అలాగే ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై సీ విజల్ యాప్ ద్వారా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయొచ్చని ఇఆర్‌ఒ భాస్కరరెడ్డి సూచించారు.

నేరాలు ఘోరాలు

మద్యంతో ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

ప్రజాశక్తి -మధురవాడ : పిఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని అనధికారికంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ వై రామకృష్ణ తెలిపారు.జివిఎంసి ఐదో వార్డు వనపర్తిలోని శివశక్తినగర్‌లో బుచ్చిబాబు, నరసింహాలు అనే ఇద్దరు వ్యక్తులు వేర్వేరుగా మద్యాన్ని అనధికారంగా అమ్ముతున్నారన్న సమాచారం మేరకు ఎస్‌ఐలు సురేష్, మన్మధరావు ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించి, ఇద్దరు నిందితులను 38మద్యం బాటిళ్లతో పట్టుకుని అరెస్ట్ చేశామన్నారు. ఎస్‌ఐలు సురేష్, మన్మధరావు కేసు దర్యాప్తు చేస్తున్నారని సిఐ రామకృష్ణ తెలిపారు.

రిలయన్స్ మార్ట్‌లో చోరీ

-రెండు లాప్‌టాప్‌లు, మూడు ఐఫోన్‌ల దొంగతనం

ప్రజాశక్తి -మధురవాడ: పిఎం పాలెం పోలీస్‌స్టేషన్ పరిధిలో లాప్‌టాప్‌లు, ఐఫోన్లు చోరీకి గురైనట్లు అందిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. నేర విభాగపు ఎస్‌ఐ రంభ శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం, పిఎం పాలెం క్రికెట్ స్టేడియం ఎదురుగా ఉన్న రిలియన్స్ మార్ట్ దుకాణం వెనుక వైపు గోడకు ఉన్న షట్టర్ పగులగొట్టి, లోపలకు చొరబడిన దుండగులు రెండు లాప్‌ట్యాప్‌లతోపాటు మూడ ఐఫోను చోరి చేశారు. దీనిపై రిలియన్స్ మార్ట్ మేనేజర్ ఎల్లారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

జాతీయ యువజనోత్సవాలలో పతకాలు

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ : పంజాబ్ రాష్ట్రం లూథియానా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జరిగిన 37వ జాతీయ యువజనోత్సవాలు ఏయూ చిత్రకళా విభాగం విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. జాతీయ స్థాయిలో రెండు విభాగాలలో పతకాలను సాధించారు. ఎయు చిత్రకళా విభాగ విద్యార్థి కె.నాగ మణికంఠ క్లే మోడలింగ్‌లో మూడవ స్థానాన్ని సాధించాడు. అదే విధంగా ఇనస్టలేషన్ పోటీలో ఎయు విద్యార్థులు జె.రంగబాబు, యుఎంఎస్ నవ్య, బి.ఝాన్సీ, కె.రేణుక బృందం రెండవ స్థానాన్ని సాధించారు. ఈ సందర్భంగా వీరిని ఎయు విసి ఆచార్య పివిజిడి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో అభినందించారు. జాతీయ స్థాయిలో ఎయు ప్రతిభను ఇనుమడింప చేసిన విభాగ విద్యార్థులను అభినందించారు. గతంలో ఏయూలో నిర్వహించిన సౌత్ జోన్ యూత్ ఫెస్టివల్‌లో పాల్గొని విజేతలుగా నిలచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. సుదీర్ఘ కాలం తరువాత ఏయూ జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ప్రిన్సిపాల్ ఏ.నరసింహారావు, విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య ఎన్.విజయమోహన్ విభాగ విద్యార్థులు పాల్గొన్నారు.

వైసిపిలో చేరిన టిడిపి ఎంపిటిసి

అనుచరులతో వైసిపిలో చేరిన టిడిపి ఎంపిటిసి

ప్రజాశక్తి - ఆనందపురం/ భీమిలి : ఆనందపురం మండలం గొట్టుపల్లి పంచాయతీ వెంకటాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం ఎంపిటిసి దొంతల కనకరాజు తన అనుచరులతో గురువారం భీమిలి వైసిపి అభ్యర్థి, ఎమ్మెలేవ్య ముత్తంశెట్టి శ్రీనివాసరావు సమక్షంలో వైసిపిలో చేరారు. వీరికి కండువాలు వేసి పార్టీలోకి ముత్తంశెట్టి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి దొంతల కనకరాజు మాట్లాడుతూ, తాను మొదటి నుంచి వైసిపికి చెందిన వాడినేనని, అయితే పంచాయతీ ఎన్నికల సందర్భంగా పార్టీలో నెలకొన్న మనస్పర్థల నేపథ్యంలో టిడిపిలో చేరి, ఎంపిటిసిగా పోటీచేసి, గెలుపొందానన్నారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా గంటా శ్రీనివాసరావును ఖరారు చేయడంతో ఆయన హయాంలో అభివృద్ధికి ఆస్కారముండదని భావించి, నిరంతరం ప్రజల మధ్య ఉండే ముత్తంశెట్టి ఆధ్వర్యంలో పనిచేసేందుకు వైసిపిలో చేరినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఆనందపురం వైసిపి మండల అధ్యక్షులు బంక సత్యం, మణిశంకర్‌నాయుడు, మజ్జి వెంకటరావు, గండిగుండం శ్రీను, పాండ్రంగి శ్రీను, గంటా జగదీశ్వరరావు, గంటా రాజు, గంటా అప్పలరాజు, పిన్నింటి రమణ, తాడివాడ అప్పలస్వామి, బంటుబల్లి బంగారు నాయుడు, బంటుబల్లి సూరప్పుడు, కోరాడ

ఇఫ్తార్ విందులో కెకె.రాజు

ముస్లిములతో కలిసి విందులో పాల్గొన్న కెకె.రాజు

ప్రజాశక్తి- సీతమ్మధార : ముస్లిముల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కట్టుబడి ఉన్నారని వైసిపి ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు అన్నారు. గురువారం జివిఎంసి 48వ వార్డు . బర్మా కాలనీ ముస్లిం వీధిలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిముల ఉపవాస దీక్షను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు తనను ఆహ్వానించడం సంతోషం కలిగించిందన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి వైసిపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కొండవాలు ప్రాంతంలోని ముస్లిముల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో 48వ వార్డు ఇన్‌ఛార్జి నీలి రవి, కార్పొరేటర్ బర్కత్ ఆలీ, ఐహెచ్ ఫరూఖీ, కెవి బాబా, వసంతల అప్పారావు, కర్రి రామిరెడ్డి, షేక్ బాబ్జి, భూలోక్ శ్రీను, చిన్న, కృష్ణ, హేమంత్, రాజన్న గంగరాజు, డోప్ప శ్రీను, కాలనీ అధ్యక్షులు షేక్ మదీనావలి, ఉపాధ్యక్షులు బషీర్ ఆలం, కార్యదర్శి షేక్ గౌస్, నాయకులు లంక భాస్కర్,ఎం.సునీల్ పాల్గొన్నారు.

వైసిపి ముమ్మర ఎన్నికల ప్రచారం

పద్మనాభంలో ఎన్నికల ప్రచారంలో ముత్తంశెట్టి

ప్రజాశక్తి- పద్మనాభం : మండలంలోని పొట్నూరు గ్రామంలో భీమిలి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని దళితవాడలో పర్యటించి మహిళల సమస్యలు తెలుసుకున్నారు. గడచిన ఐదేళ్లలో ఎమ్మెల్యేగా తాను చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని, ఎమ్మెల్యేగా తనకు ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ సుంకర గిరిబాబు, వైసిపి మండల అధ్యక్షులు కోరాడ లక్ష్మణరావు, స్థానిక నాయకులు బి.గురునాయుడు, టి. అప్పలనాయుడు, బి అప్పారావు, ఈశ్వరరావు, మామిడి శివ, కె.రామేశ్వరరావు పాల్గొన్నారు.

ములగాడ: పశ్చిమ ఎమ్మెల్యేగా వైసిపి అభ్యర్థి ఆడారి ఆనందకుమార్‌ను గెలిపించాలని కోరుతూ అతని సోదరి, యలమంచిలి మున్సిపల్ వైస్‌చైర్మన్ పిల్లా రమాకుమారి గురువారం జివిఎంసి 59వ వార్డు పారిశ్రామికప్రాంతంలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ పుర్రె పూర్ణశ్రీ సురేష్, వార్డు వైసిపి అధ్యక్షులు రేవల్ల సత్యనారాయణలతో కలిసి ఇంటింటికీ వెళ్లి, ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఆనందకుమార్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. పలువురు కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, ఇతర వైసిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోపాలపట్నం : 91వ వార్డు లక్ష్మీనగర్‌లో జివిఎంసికోఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు పేడాడ రమణికుమారి ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గునిశెట్టి శ్రీనివాసరావు, 92వ వార్డు అధ్యక్షులు గొర్లె అప్పలస్వామి నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు గేదెల మురళీకృష్ణ, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోపాలపట్నంలో ఆనందకుమార్‌కు మహిళల హారతులు

గాజువాక: 70వ వార్డు డ్రైవర్స్ కాలనీ దశమికొండ, ఎల్‌బిఎస్ నగర్ తదితర ప్రాంతాలలో వార్డ్ కార్పొరేటర్ ఉరుకుంటి రామచంద్రరావు ఆధ్వర్యంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి అమర్‌నాథ్ గడపగడపకు వెళ్లి కరపత్రాలను పంచుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉరుకూటి అప్పారావు, కొణతాల రాము, గోశాల మోహన్‌కృష్ణ, పాల్గాట్ కృష్ణ, బాబులు నాయుడు, మడిసరాము, పుట్టెం చిరంజీవి పాల్గొన్నారు.

11వ వార్డులో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి - ఆరిలోవ : బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా 11వ వార్డు టిడిపి ఇన్‌చార్జి రాగతి అచ్యుతరావు, వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు ఆధ్వర్యంలో గురువారం బాలాజీనగర్, అన్నానగర్, తోటగరువు ప్రాంతాల్లో టిడిపి సూపర్ సిక్స్ పథకాలపై ప్రచారం నిర్వహించారు. టిడిపి, బిజెపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గడచిన ఐదేళ్లలో వైసిపి ప్రజాకంటక పాలనలో అన్ని వర్గాల ప్రజలు పడ్డ ఇబ్బందులను వివరించారు. రాష్ట్రాభివృద్ధి, పాలన మళ్లీ గాడీలో పడాలంటే వచ్చే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. తూర్పు ఎమ్మెల్యేగా వెలగపూడి రామకృష్ణబాబు, ఎంపీగా శ్రీభరత్‌లకు సైకిల్ గుర్తుపై ఓటేసి మంచి మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మూది అప్పారావు, ఎం.కృష్ణంరాజు పాల్గొన్నారు.

ఉక్కు కార్మికుల వేతనాలు చెల్లించాలి

స్టీల్ సిఎండికి 78వ వార్డు కార్పొరేటర్ గంగారావు లేఖ

ప్రజాశక్తి-ఉక్కునగరం : స్టీల్‌ప్లాంట్ కార్మికులకు, ఆఫీసర్లకు, కాంట్రాక్ట్ కార్మికులకు ఎలాంటి వివక్షత లేకుండా వేతనాలు చెల్లించాలని 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి గంగారావు కోరారు. ఈ మేరకు స్టీల్ ప్లాంట్ సిఎండి అతుల్ బట్‌కు లేఖ రాశారు. స్టీల్ ప్లాంట్‌లో గత నెల రూ. 2500 కోట్లకుపైగా స్టీల్ అమ్మకాలు జరిగాయని, ఫోర్జ్డ్ వీల్ ప్లాంట్ రైల్వేకు అమ్మకం ద్వారా రూ.1100 కోట్లు, హెచ్ బి కాలనీ స్థలాల ద్వారా రూ.243 కోట్లు నిధులు రానున్నాయని, జిందాల్ నుండి రూ.1200 కోట్లు, టాటా స్టీల్ ద్వారా రూ.800 కోట్లు నిధులు కంపెనీకి వచ్చినట్లు తెలుస్తోందన్నారు. కానీ ఉద్యోగులకు మాత్రం మార్చి నెల వేతనాలు ఇవ్వకుండా జాప్యం చేయడం సరైన పద్ధతి కాదన్నారు. నష్టాల పేరు చెప్పి వేతన ఒప్పందం అమలు నిరాకరించడం చట్టవిరుద్ధమన్నారు. ఉక్కు కార్మికులు, అధికారుల తీవ్ర అగ్రహానికి కారణమయ్యే ఇటువంటి చర్యలను తక్షణం ఉపసంహరించుకోకపోతే తీవ్ర ప్రతిఘటన, ఉద్యమాన్ని చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు.

మొక్కజొన్న కొనుగోలుకు
రైతుల ఎదురుచూపు

పొలాల్లోనే ఉన్న ఎండిన మొక్కజొన్న కంకులు

- కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు కానరాని చర్యలు
- పొలాల్లో ఎక్కడికక్కడే ఆరుబయట ఎండిన కంకులు
- నిల్వ చేసే సదుపాయం లేక అన్నదాతల అవస్థలు
- ఎవరికి చెప్పుకోవాలో తెలియక రైతన్నల అయోమయం

ప్రజాశక్తి -పద్మనాభం : ప్రస్తుతం రబీ సీజన్‌లో మొక్కజొన్న కొనుగోళ్లకు రైతన్నలకు ఎదురుచూపులు తప్పడం లేదు. మండలంలోనిమండలంలో మద్ది, పద్మనాభం, కృష్ణాపురం, వికె.పాలెం, బిహెచ్ పురం, గంధవరం, అనంతవరం, రెడ్డిపల్లి, పొట్నూరు, పాండ్రంగి తదితర గ్రామాల్లో ఈ ఏడాది రబీ సీజన్‌లో వేసిన మొక్కజొన్న పంటను రైతులు విరివిగానే సాగు చేశారు. ప్రస్తుతం పంట దశ కోత దశకు వచ్చింది. కొన్నిచోట్ల రైతుల మొక్కజొన్న వెన్నులను కోసి, పండించిన పొలంలోనే ఎండకు ఆరబెట్టి సిద్ధం చేస్తున్నారు. ఇంకా అనేక ఎకరాల్లో కోతకు సిద్ధంగా ఉంది. అయితే మొక్కజొన్న పంట సిద్ధమైనా కొనేనాధులే లేకపోవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. పండిన పంట పొలాల్లోనే ఆరుబయట పడిగాపులు పడుతోందని, దాన్ని ఎక్కడైనా సురక్షిత ప్రదేశంలో నిల్వ ఉంచుదామంటూ ఆ సదుపాయం లేదని రైతులు వాపోతున్నారు. పొరపాటున వర్షం కురిస్తే, ప్రస్తుతం పొలాల్లో మట్టిపైనే ఆరబెట్టిన మొక్కజొన్న కంకులు మట్టిపాలు కావడం ఖాయమని ఆందోళన చెందుతున్నారు.

గతంలో మొక్కజొన్న పంట సిద్ధమైన వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయని పరిస్థితి ఉంటే ఎమ్మెల్యే, ఇతర ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళితే, వారు స్పందించి, అధికారులతో మాట్లాడి, ఒకటిరెండు రోజులు అటూఇటుగానైనా కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు చర్యలు చేపట్టేవారు. ప్రస్తుతం ఎంపీ, ఎమ్మెల్యేల పదవీకాలం ముగిసి, వారంతా ఎన్నికలకు సిద్ధమౌతున్నారు. అధికారులు కూడా ఎన్నికల నిర్వహణ పనుల్లోనే నిండా తలమునకలై ఉన్నారు. ఈ పరిస్థితుల్లో తమ గోడును ఎవరికి చెప్పకోవాలో తెలియక, ఎవరు స్పందించి మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తారో కానరాక రైతులంతా అయోమయం, ఆందోళనకర పరిస్థితిలో ఉన్నార. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు స్పందించాలని, మండలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి కొనుగోళ్లు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

చేపల వేట సామగ్రి అందజేత

వేట సామగ్రి అందుకున్న బాధిత మత్స్యకారులు

ప్రజాశక్తి -తగరపువలస : సముద్రంలో చేపల వేటకు వెళ్లి ప్రమాదంలో వలలు పోగొట్టుకున్న భీమిలి మండలం పెద నాగమయ్యపాలెం, ఎర్రయ్య పాలెం గ్రామాలకు చెందిన కొందరు బాధిత మత్యకారులకు చిప్పాడ, దివీస్ సంస్థ రూ 5.20లక్షల విలువైన చేవల వేట సామగ్రి, వలలను గురువారం అందజేసింది. పెద నాగమయ్య పాలెంలో జరిగిన కార్యక్రమం లో దివీస్ సిఎస్ఆర్ మేనేజర్ డి సురేష్‌కుమార్, ప్రతినిధులు ఎ శ్రీనివాస్, కె నరసింహ, మత్య కారులు పాల్గొన్నారు

విశాఖ 'ఉక్కు' రక్షణకు కట్టుబడి ఉన్నాం

ప్రజాశక్తి -గాజువాక : విశాఖ స్టీల్‌ప్లాట్ పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని టిడిపి గాజువాక నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు అన్నారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ. కార్మికులు, నిర్వాసితు న్యాయమైన పోరాటానికి సంపూర్ణ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను అదానీకి అమ్మేయడమే జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైసిపి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇప్పటికే వైసిపి నేతల ప్యాకేజీ కోసం కారుచౌకగా గంగవరం పోర్టులోని రాష్ట్ర ప్రభుత్వ వాటాలను ఆదానీకి కట్టబెట్టారని మండిపడ్డారు. ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత తన అనుయాయులైన బినామీ కాంట్రాక్టర్లకు రూ.13వేల కోట్ల రాష్ట్ర సంపదను ధారదత్తం చేసిన సిఎం జగన్‌రెడ్డి, ఫించన్ల కోసం లబ్ధిదారులకు రోడ్డు పాల్జేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.4వేలు నెలసరి పింఛనును ప్రతినెలా ఒకటోతేదీనే ఇంటింటికీ అందజేస్తామన్నారు.

గాజువాక ఎమ్మెల్యేగా తనను గెలిపించే, నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మోడల్‌గా తీర్చిదిద్దుతా నన్నారు. కార్యక్రమంలో నియోజవర్గ టిడిపి సమన్వయ కర్త ప్రసాదుల శ్రీనివాస్, జనసేన గాజువాక నియోజవర్గ ఇన్‌ఛార్జి కోన తాతారావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి గడసాల అప్పారావు, గంధం వెంకటరావు, కార్పొరేటర్లు పల్లా శ్రీనివాసరావు. మొల్లి ముత్యాలనాయుడు, గాజువాక బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు వెన్నెల ఈశ్వరరావు నల్లూరి సూర్యనారాయణ, గోమాడ వాసు, ఎస్ రతన్‌కాంత్, సింగూర్ ఆనంత్ పాల్గొన్నారు.

న్యాయవాదుల సంఘం ఎన్నికలు
ప్రశాంతం

ప్రజాశక్తి- విశాఖ లీగల్ : ప్రతిష్టాత్మకమైన విశాఖపట్నం జిల్లా న్యాయవాదుల సంఘం కార్యవర్గం ఎన్నిక గురువారం ప్రశాంతంగా ముగిసింది. ఎన్నికల అధికారిగా వ్యవహరించిన ఎన్ నరసింహమూర్తి తెలిపిన వివరాలివి. విశాఖ న్యాయవాదుల సంఘంలో మొత్తంగా 2866 మంది అర్హులైన ఓటర్లు ఉండగా, 2139 మంది ఓటుహక్కును వినియోగించుకున్నారు. 74.6శాతం పోలింగ్ నమోదైంది. ఉదయం పదిన్నర గంటలకు మందకొడిగా ప్రారంభమైన ఓటింగ్, మధ్యాహ్నం12 గంటల తర్వాత ఊపందుకుని, రెండున్నర గంటల వరకు గుంపులుగుంపులుగా న్యాయవాదులు వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అధ్యక్ష పదవికి బెవర సత్యనారాయణ, సన్నీ యాదవ్ ప్రధాన పోటీ ఉండగా, ప్రధాన కార్యదర్శి పదవికి ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ న్యాయవాది నూకల వెంకటేశ్వరరావు, నరేష్ మధ్య ప్రధాన పోటీ ఉంటుందని ఓటింగ్ సరళిని బట్టి అంచనా వేస్తున్నారు. 18 మంది కార్యవర్గ సభ్యుల స్థానాలకు 51 మంది అభ్యర్థులు పోటీకి పడ్డారు. గురువారం రాత్రి 7 గంటల తర్వాత ఓట్ల లెక్కింపు ఉంటుందన్లి సహాయ ఎన్నికల అధికారులు ఎంకే శ్రీనివాస్, బండి ప్రభాకర్ తెలిపారు.

పింఛన్ల సక్రమ పంపిణీకి చర్యలు

జెడ్‌సి హేమలత

ప్రజాశక్తి-వేపగుంట : లబ్ధిదారులందిరకీ సామాజిక పింఛన్లు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నామని జివిఎంసి ఎనిమిదో జోన్ కమిషనర్ హేమలత అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ జోన్ పరిధిలోని 70 సచివాలయాల్లో 15 వేలకు పైబడి పెన్షన్ లబ్ధిదారులున్నారని, ఇప్పటికే 85శాతం పింఛన్లు పంపిణీ పూర్తిచేశామన్నారు. ఎండలతీవ్రత దృష్ట్యా పింఛన్లు తీసుకునేందుకు వచ్చిన లబ్ధిదారులు ఎటువంటి ఇబ్బంది పడకుండా సచివాలయాల వద్ద టెంట్లు ఏర్పాటు చేశామన్నారు

ఉక్కు ఫైనాన్స్ డైరెక్టర్‌ను కలిసిన త్రిఫ్ట్ సభ్యులు

స్టీల్‌ప్లాంట్ ఫైనాన్స్ డైరెక్టర్‌తో మాట్లాడుతున్న త్రిఫ్ట్ సొసైటీ సభ్యులు

ప్రజాశక్తి-ఉక్కునగరం : స్టీల్‌ప్లాంట్ ఫైనాన్స్ విభాగానికి నూతన డైరెక్టర్‌గా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన చలువది శ్రీరామ వెంకట గోపాలకృష్ణ గణేష్‌ను గురువారం స్టీల్‌ప్లాంట్ త్రిఫ్ట్ సొసైటీ పాలకవర్గం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సొసైటీ ఉపాధ్యక్షుడు కె.ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. త్రిఫ్ట్ సొసైటీ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని ఫైనాన్స్ డైరెక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి డి శ్రీరామచంద్రమూర్తి, కోశాధికారి డివిఎస్ఎస్ కొండరాజు, డైరెక్టర్లు కె.శ్రీనివాస్ ఎంవి.రమణ సీనియర్ మేనేజర్ దామోదరరెడ్డి పాల్గొన్నారు.

డాక్టర్ శ్రీకృష్ణకు
యోగ చికిత్స ఆచార్య పురస్కారం

డాక్టర్ శ్రీకృష్ణను అభినందిస్తున్న విసి ప్రసాదరెడ్డి

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ : ఆంధ్రవిశ్వవిద్యాలయం యోగా విభాగం గౌరవాచార్యులు డాక్టర్ చందన శ్రీకృష్ణకు యోగ చికిత్స ఆచార్య పురస్కారం లభించింది. ఇండియన్ యోగా అసోసియేషన్ డాక్టర్ శ్రీకృష్ణ సేవలను గుర్తిస్తూ ఈ గౌరవాన్ని అందించింది. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకృష్ణను ఎయు విసి ఆచార్య పివిజిడి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో అభినందించారు. యోగాతో రోగాలను మాన్పే దిశగా డాక్టర్ శ్రీ కృష్ణ పనిచేస్తున్నారు. కార్యక్రమం లో ఏయూ యోగా కేంద్రం గౌరవ సంచాలకులు ఆచార్య ఓ.ఎస్.ఆర్.యు భాను కుమార్ పాల్గొన్నారు.

7న జూలో ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు

ప్రజాశక్తి - ఆరిలోవ : నేషనల్ జూ లవర్స్ డే సందర్భంగా ఈనెల 7న ఆదివారం, ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాలలో చిన్నారులకు ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించనున్నట్లు జూక్యూరేటర్ డాక్టర్ నందనీ సలారియా తెలిపారు. 7న ఆదివారం ఉదయం 10 గంటల నుంచి 12 వరకు ఈ పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. 3 నుంచి 12 ఏళ్ళ లోపు చిన్నారులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చున్నారు. జూలో ఉన్న జంతువుల థీమ్‌లో ఉన్న డ్రెస్‌లు చిన్నారులు ధరించి పోటీల్లో పాల్గొనాలని సూచించారు. వాళ్లు వేషం వేసిన జంతువుకు సంబందించి ఏదైనా కొంత సమాచారం చెప్పడం, లేదా వాటి వలే శబ్ధం చేస్తూ వాటిని అనుకరణ చేయవచ్చున్నారు. చిన్నారులకు వన్యప్రాణులపై అవగాహన కల్పించడంతో పాటు వాటి సంరక్షణ గురించి తెలియజేయడం కోసం ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేలా చిన్నారులను తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు ప్రోత్సహించాలని క్యూరేటర్ డాక్టర్ నందనీ సలారియా తెలిపారు.

గెస్ట్‌హౌస్‌ల లీజు ప్రతిపాదన వద్దు

- యాజమాన్యం ప్రయత్నాలను ఖండించిన స్టీల్ సిఐటియు

ప్రజాశక్తి-ఉక్కునగరం : విశాఖ స్టీల్ ప్లాంట్ ఆధ్వర్యంలో నడుస్తున్న గంగవరం గెస్ట్‌హౌస్, ఉక్కునగరంలోనిఉక్కు హౌస్‌లను 30ఏళ్లపాటు ప్రైవేట్ కాంట్రాక్టర్లకు లీజుకు ఇచ్చేందుకు యాజమాన్యం ప్రతిపాదనను తక్షణమే ఉపసంహరించుకోవాలని స్టీల్ సిఐటియు అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు వైటి.దాస్,యు రామస్వామి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గెస్ట్ హౌస్‌లు ప్రైవేటుకు లీజుకిస్తేకార్మికులకు అన్యాయం జరుగుతుందని, ఉక్కునగరంలో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.. స్టీల్‌ప్లాంట్ కార్మికులు శుభకార్యాలకు వినియోగించుకునే గెస్ట్‌హౌస్‌ను ప్రయివేటు వ్యక్తులకు కట్టబెడితే ఉద్యోగులు, కార్మికుల అవసరాలకు అందుబాటులో ఉండకపోగా, అధికఛార్జీలు చెల్లించే పరిస్థితి ఉత్పన్నమౌతుందన్నారు. స్టీల్‌ప్లాంట్ నియంత్రణలో ఉన్నప్పటికే అపుడపుడూ మద్యం, జూదం వంటి అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని, అదే ప్రయివేటుకు కట్టబెడితే విచ్చలవిడితనం మరింత పెరిగిపోతుందన్నారు. దేశభద్రత దృష్ట్యా గంగవరం గెస్ట్‌హౌస్ ఎంతో కీలకమైందని, అటువంటిచోట ప్రయివేటు వ్యక్తుల పెత్తనం ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని, ఇటువంటి ప్రయత్నాలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

టైల్స్ దుకాణంపై జిఎస్‌టి అధికారుల దాడులు

- బిజెపి, టిడిపి కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల వాగ్వివాదంతో హైడ్రామా

- వైసిపి మెప్పుకోసమేనంటూ ఆరోపణ

విజిలెన్స్ అధికారులతో వాగ్వివాదం చేస్తున్న బిజెపి ఎంపీ అభ్యర్థి సిఎం.రమేష్, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాజు తదితరులు

ప్రజాశక్తి-చోడవరం

మండలంలో గాంధీ గ్రామంలో ఉన్న బుచ్చిబాబు ట్రేడర్స్ టైల్స్ దుకాణంపై జీఎస్టీ డైరెక్టర్ ఆఫ్ రెవెన్యూ విజిలెన్స్ అధికారి ఆధ్వర్యంలో గురువారం దాడులు నిర్వహించారు. ఈ దాడులను స్థానిక వైసీపీ నేతలు చేయించారని ఆరోపిస్తూ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కెఎస్ఎన్ఎస్.రాజు వ్యాపారికి మద్దతు పలికి, అనకాపల్లి పార్లమెంటు బిజెపి అభ్యర్థి సీఎం రమేష్‌ను రప్పించారు. దీంతో గురువారం సాయంత్రం టైల్స్ షాపు వద్దకు ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు చేరుకోవడంతో కొంతసేపు హైడ్రామా నడిచింది. వైసీపీ నాయకుల మెప్పుకోసం దాడులు నిర్వహించడం సరికాదని ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ విజిలెన్స్ అధికారులతో వాగ్వివాదానికి దిగారు. దీంతో షాపు వద్ద కొంతసేపు ఘర్షణ వాతావరణం నెలకొంది. అధికారులు వెనతిరగకపోతే రోడ్డుపై ధర్నా చేస్తామని హెచ్చరించారు. అయితే విజిలెన్స్ అధికారులు దుకాణం కార్యకలాపాల రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. దీంతో అక్కడకు చేరుకున్న టిడిపి కార్యకర్తలు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కరణం ధర్మశ్రీ, ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తమ కౌంటర్‌లో ఉన్న పాతిక లక్షల రూపాయలను అధికారులు తీసుకువెళ్లారనిషాపు యజమాని బుచ్చిబాబు ఆరోపించాడు. ఎన్నికలు దగ్గరిలో ఉండడంతో ఈ దాడులను టిడిపి, బిజెపి రాజకీయంగా ఉపయోగించుకొనేందుకు ప్రయత్నించాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

బిజెపి గురివింద నీతి

బిజెపి నాయకుల తీరు గురివింద గింజ నీతిని గుర్తుకు తెస్తోంది. దేశంలో ఇడి, సిబిఐలను దుర్వినియోగం చేసి ప్రతిపక్ష పార్టీలకు చెందిన పలువురు నేతలపై దాడులు నిర్వహించి, కేసులు బనాయించి వారిని తమ దారికి తెచ్చుకోవడం, లేదంటే జైలుకు పంపించడం వంటి చర్యలకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పాల్పడుతోంది. ఇలా దాడులు చేసిన తరువాత బిజెపిలో చేరిన వారిపై కేసులు లేకుండా చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలాగే సిఎం రమేష్ బిజెపి ప్రభుత్వం చేసిన ఐటి దాడులతో టిడిపిని వీడి బిజెపిలో చేరగా, ఇప్పుడు ఆ కేసు ఊసేలేకుండా పోయింది. అలాంటి వ్యక్తి చోడవరంలో వైసిపి నాయకులే దాడులు చేయించారని అధికారులతో ఘర్షణకు దిగడం శోచనీయం.

నిరసన తెలుపుతున్న పారిశుధ్య కార్మికులు

పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి- అనకాపల్లి

మండలంలోని తుమ్మపాల మేజర్ పంచాయతీ పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం పంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. తమకు రోజువారి జీతం రూ.500 ఇవ్వాలని, ప్రతి నెల జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పిఎఫ్ ఈఎస్ఐ, బీమా సదుపాయం వంటి సౌకర్యాలు లేకుండా గత 15 ఏళ్లుగా పనిచేస్తున్న కార్మికులను పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. తమ డిమాండ్లను అధికారులను అడిగితే వాటిని పరిష్కరించకపోగా బయటనుంచి పారిశుధ్య కార్మికులను రోజుకు 750 రూపాయల చొప్పున చెల్లించి రప్పించుకొని గత నాలుగైదు రోజులుగా పనిచేయించడం తగదన్నారు. తక్షణమే తమ సమస్యలు ప్రజా ప్రతినిధులు అధికారులు పరిష్కరించాలని కోరారు.

ప్రచారంలో పాల్గొన్న టిడిపి అభ్యర్థి పైలా ప్రసాదరావు

మామిడిపాలెం పైలా ప్రచారం

ప్రజాశక్తి-దేవరాపల్లి

టిడిపి, జనసేన, బీజేపీ కూటమి మాడుగుల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పైలా ప్రసాదరావు మండలంలోని మామిడిపల్లి గ్రామంలో గురువారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. టిడిపి శ్రేణులతో కలిసి బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పైలా మాట్లాడుతూ టిడిపితోనే మాడుగుల నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పోతల పాత్రునాయుడు, టిడిపి, జనసేన నాయకులు శరకాన సూర్యనారాయణ, బండారు రామారావు, గాలి రవికుమార్, ఎంపీటీసీ రెడ్డి బలరాం, రెడ్డి శ్రీను, కడిమి నాగేశ్వరావు, రాయిపురెడ్డి కృష్ణ, కుంచ అంజిబాబు, యాళ్ల ప్రసాదు, స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో ఎన్నికల కమాండ్ కంట్రోల్ రూమ్

ప్రజాశక్తి-అనకాపల్లి

సార్వత్రిక ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ నిబంధనలను అనుసరించి జిల్లాలో ఎన్నికల కమాండ్ కంట్రోల్ రూమ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని అందరికీ తెలియజేయడం, ఎన్నికలలో నిబంధనలను అతిక్రమించిన వారిపై తగిన చర్యలు తీసుకోవడం కొరకు ఈ కమాండ్ కంట్రోల్ రూమ్ పని చేస్తుందని చెప్పారు. దీనిలో ముఖ్యంగా తొమ్మిది విభాగాలుంటాయని మీడియా మోనటరింగ్, సోషల్ మీడియా మోనటరింగ్, కంప్లైంట్స్ మోనటిరింగ్, కాల్ సెంటర్, కమ్యూనికేషన్ కంట్రోల్ రూమ్, ఎక్స్ పెన్డీచర్ మొనటరింగ్, మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్, వాహనాల పర్యవేక్షణ (జిపియస్ ట్రాకింగ్), వెబ్ క్యాస్టింగ్ విభాగాలుంటాయని చెప్పారు. జిల్లాలో జరిగే ఎన్నికల ప్రక్రియ మొత్తం ఇక్కడి నుండే గమనించవచ్చన్నారు. ఈ విభాగాలన్నింటికీ జిల్లా అధికారులు నేతృత్వం వహిస్తున్నట్లు చెప్పారు. వివిధ శాఖలలో వున్న నిపుణులైన సిబ్బందిని ఎంపికచేసి నియమించడం జరిగిందని తెలిపారు.

కమాండ్ కంట్రోల్ కేంద్రం ఇన్ ఛార్జి పి.ప్రసాద్ కంట్రోల్ సెంటర్ గూర్చి వివరిస్తూ మీడియా మోనటరింగ్ సెంటర్‌లో పత్రికలు, టీవీ ఛానళ్లలో వచ్చే వార్తలు, స్క్రోలింగులు, ఇతర సమాచారం రికార్డు చేయడం జరుగుతుందన్నారు. గుర్తించిన అంశాలను సంబంధిత పార్టీలు, అభ్యర్థుల పరంగా పొందుపరుస్తారని చెప్పారు. సోషల్ మీడియా విభాగంలో యూట్యూబ్, వాట్సాప్, ట్విట్టర్, ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్ మొదలైన వాటిలో వచ్చిన సమాచారాన్ని సేకరిస్తారన్నారు. గ్రీవెన్స్ కాల్ సెంటర్ లో టోల్ ఫ్రీ నం . 1950, ల్యాండ్ లైన్ నంబర్ 08924 226599 నంబరుకు వచ్చిన ఫిర్యాదులను జరుగుతుందన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ విభాగంలో ఫ్లయింగ్ స్క్వాడ్ తీసిన వీడియోలను వీడియో వీవింగ్ టీమ్ పరిశీలించి ఎన్నికలలో పార్టీలు అభ్యర్థులు ఎన్నికల కోడ్ ను పాటిస్తున్నదీ లేనిదీ గమనించి తగిన చర్యలు చేపడతారని చేప్పారు.

ఎన్‌టిఆర్ ఆసుపత్రికి నెబులైజర్ వితరణ

ప్రజాశక్తి -అనకాపల్లి

జేడీ ఫౌండేషన్, జై భారత్ నేషనల్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వివి లక్ష్మీనారాయణ పుట్టినరోజు సందర్భంగా జేడీ ఫౌండేషన్ తరపున స్థానిక ఎన్టీఆర్ జిల్లా వైద్యాలయానికి నెబులైజర్‌ను జై భారత్ అనకాపల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ కనిశెట్టి సురేష్ బాబు అందజేశారు. ఆస్తమా ఊపిరితిత్తుల బాధితులకు ఉపసమనం కల్పించేందుకు ఆవిరిని పట్టే నెబులైజర్ రోగులకు ఎంతో ఉపయోగకరం అని సురేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎమ్ఓ డాక్టర్ లక్ష్మణ్ శ్రీనివాస్, ఫిజీషియన్ అశోక్, డ్యూటీ డాక్టర్ నాయుడు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల ప్రచారం

ప్రజాశక్తి-అనకాపల్లి

అనకాపల్లి పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల వైసిపి అభ్యర్థులు బూడి ముత్యాలనాయుడు, మలసాల భరత్ కుమార్ గురువారం పట్టణంలోని విజయరామరాజుపేటలో వైసిపి పట్టణ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. గడపగడపకు వెళ్లి రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి తమను గెలిపించాలని వారు అభ్యర్థించారు. ఈ సందర్భంగా బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా వైసిపి ప్రభుత్వం పని చేసిందని తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వ పాలనలో ప్రతి కుటుంబానికీ మంచి జరిగిందని, మరోసారి జగన్‌ను ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఇన్‌ల్యాండ్ వాటర్ వేవ్ అథారిటీ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, వైసిపి నాయకులు పలకా రవి, జాజుల రమేష్, దొడ్డి శ్రీను, పలకా యశోద, పలక సత్యనారాయణ, గైపూడి రాము తదితరులు పాల్గొన్నారు.

నూకాంబికా అమ్మవారిని దర్శించుకున్న బూడి, మలసాల

కశింకోట : మండలంలోని గొబ్బూరు గ్రామంలో శ్రీనూకాంబిక అమ్మవారి ఆలయాన్ని గురువారం వైసిపి అనకాపల్లి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బూడి ముత్యాల నాయుడు, మలసాల భరతకుమార్ సందర్శించి అమ్మవారికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కలగ లక్ష్మి గున్నయ్యనాయుడు, సర్పంచ్ మళ్ళ మణి గోపి, మలసాల కిషోర్, నమ్మి గణేష్ పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం చేస్తున్న బూడి, మలసాల తదితరులు

పార్టీ మారిన వారంతా టిడిపి వాళ్ళే

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట

బుచ్చయ్యపేట మండలల నుండి బుధవారం టిడిపిలో చేరిన వారంతా గతంలో టిడిపి నుండి వైసీపీలోకి వచ్చిన వారేనని అసలైన వైసీపీ నేతలెవరూ టిడిపిలోకి వెళ్లలేదని జడ్పిటిసి దొండా రాంబాబు, ఎంపీపీ దాక వరపు నాగేశ్వరి దేవి అన్నారు. గురువారం మండలంలోని కేపీ అగ్రహారంలో వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికలలో వారంతా టిడిపి కోసమే పని చేశారని, ఎన్నికలయ్యాక వైసీపీలో చేరి అధికారం అనుభవించి మళ్లీ ఎన్నికల ముందు టిడిపిలోకి వెళ్లిపోయారని తెలిపారు. వెళ్లిన వారిలో ఎక్కువ మంది విశాఖ డెయిరీ ఉద్యోగులు, పాల సంఘం అధ్యక్షులే ఉన్నారన్నారు. వారు వెళ్లడం వలన వైసీపీకి ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. ధర్మశ్రీకి గత ఎన్నికల కంటే ఈసారి అధిక మెజారిటీ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ వైసీపీలోనే ఉన్నందువలన డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణను డైరెక్టర్ పదవి నుండి తొలగించాలని తాము కోరతామన్నారు. వెళ్లిన వారిలో కూడా కొంతమంది పునరాలోచనలో పడ్డారని, వారు తిరిగి మళ్లీ వైసీపీకి వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైసీపీ నేతలు కే అచ్చం నాయుడు, జనార్ధన రావు, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, పిఏసీఎస్ అధ్యక్షులు పాల్గొన్నారు.

కొణతాల ప్రచార రథం ప్రారంభం

ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-అనకాపల్లి

తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి కొణతాల రామకృష్ణ నూతన ప్రచార రథాన్ని గురువారం ప్రారంభించారు. మొదటిగా ఆర్యవైశ్యులతో ప్రారంభించుకోవటం శుభపరిణామంగా భావించి ఇమ్మడిశెట్టి నాగుబాబు పద్మజ దంపతులతో శ్రీనూకాంబిక అమ్మవారి సన్నిధిలో పూజా కార్యక్రమాలు నిర్వహించి జెండా ఊపి ప్రచార రథాన్ని ప్రారంభించడం జరిగింది. అనంతరం కొణతాల రామకృష్ణతో జనసేన నాయకులు శ్రీరామదాసు గోవింద, తాడి రామకృష్ణ, టిడిపి నాయకులు మళ్ల సురేంద్ర, బొడ్డేడ జోగినాయుడు, కొణతాల సంతోష అప్పారావు నాయుడు, ప్రచార రథంపైకి ఎక్కి అభివాదం చేస్తూ పట్టణ పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు.

13వ వార్డులో ప్రచారం

అనకాపల్లి కూటమి అభ్యర్థులు కొణతాల రామకృష్ణ, సీఎం రమేష్‌లను గెలిపించాలని కోరుతూ టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు గురువారం ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని పాత 13వ వార్డులో మాజీ కౌన్సిలర్ కుప్పిలి జగన్ ఆధ్వర్యంలో చినరాజుపేట, వడ్డీల వీధి, సుంకర వారి వీధి, యర్రావారి వీధి తదితర ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుసుకొని ఓట్లు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కెకెవిఎ.నారాయణరావు, బోడి వెంకటరావు, సిరసపల్లి ఆదిబాబు, పెదగాడి భాస్కరరావు, ఏనుగుల శ్రీను, అయితే అప్పలనారాయణ, పండూరి సత్యనారాయణ, యర్రా సత్యనారాయణ, సూరే సుబ్బారావు పాల్గొన్నారు.

ఓటర్లకు ఇబ్బంది లేకుండా పోలింగ్ ప్రక్రియ

కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి ఆదేశం

ప్రజాశక్తి-అనకాపల్లి

పోలింగ్ ప్రక్రియలో ఓటర్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సజావుగా జరిగేలా తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి ఆర్వోలను ఆదేశించారు. కలెక్టరు కార్యాలయంలో గురువారం అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులతోపాటు వికలాంగులను అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. పోస్టల్ బ్యాలట్లకు సంబంధించి ఎన్నికలలో పాల్గొనే సిబ్బందికి శిక్షణా కేంద్రాల వద్దే పోలింగ్ ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రానికి రాలేని 85 సంవత్సరాలు నిండిన సీనియర్ ఓటర్లు, దివ్యాంగ ఓటర్లకు ముందుగా 12డి ఫారం ఇచ్చి దరఖాస్తు చేయించాలని సూచించారు. ఒకసారి ధరఖాస్తు చేసిన తరువాత వారు ఇంటివద్దనే తప్పక ఓటు వేయవలసి వుంటుందన్నారు. సర్వీసు ఓటర్లు, ఎన్నికల సిబ్బంది కి పోస్టల్ బ్యాలట్ తప్పక ఇవ్వాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే వృద్దులు, వికలాంగులకు వాహనసౌకర్యం కల్పించాలని ఆదేశించారు. హెూమ్ ఓటింగ్‌లో రహస్యవోటింగ్‌కు తగిన జాగ్రత్తలు చేపట్టాలన్నారు. స్ట్రాంగ్ రూమ్‌లు, డిస్ట్రిబ్యూటింగ్, కలెక్షన్, సిబ్బందికి చెల్లింపుల వద్ద నిపుణులైన సిబ్బందిని నియమించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి, అనకాపల్లి, నర్సీపట్నం ఆర్డీవోలు చిన్నికృష్ణ, జయరామ్, డిఎంఅండ్ హెచ్వో డాక్టర్ హేమంత్, ఆర్వోలు మనోరమ, గీతాంజలి, సత్యవాణి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు డి.రామ్మూర్తి, తాశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి

డిప్యూటీ సిఎం బూడిని సత్కరిస్తున్న యాదవ సంఘం నేతలు

బూడిని కలిసిన యాదవ సంఘం నాయకులు

ప్రజాశక్తి-అనకాపల్లి : ఉప ముఖ్యమంత్రి, వైసిపి అనకాపల్లి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడుని తారువాలో గురువారం అనకాపల్లి నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యాదవ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. బూడిని కలిసిన వారిలో సంఘం అధ్యక్షులు పంచదారల కన్నారావు, కరక సోమి నాయుడు, బాధపు తాతారావు, మురుకుర్తి శ్రీను, ఈగల మహేష్, మొల్లి ప్రసాద్ బాధపు హరి, వాయిబోయిన ఈశ్వరరావు, కోన ఉమా, కుండల రామకష్ణ, పాము సన్ని బాబు, నాయుడు తదితరులు ఉన్నారు.

నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి -అనకాపల్లి : వేసవిలో మంచినీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గురువారం జీవీఎంసీ జోనల్ కార్యాలయం వద్ద ప్లకార్డులతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ ఇప్పటికే సూర్యుని ప్రతాపం తీవ్రతరం అయిందని, భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని అధికారులు ప్రకటిస్తున్న నేపథ్యంలో జీవీఎంసీ అధికారులు ప్రజాప్రతినిధులు మంచినీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ చిన్నియాదవ్, ప్రధాన కార్యదర్శి ఆళ్ల ప్రవీణ్ కుమార్, శోభన్ బాబు సేవా సమితి చైర్మన్ ముగడ అప్పారావు, బిసి సంక్షేమ సంఘం నాయకులు యడ్ల రామకష్ణ, ఆర్యవైశ్య యువజన సంఘం నాయకులు ఉప్పల సాయి, సామాజిక సేవకులు ముvvల రాజు, బర్నికాన రేవతి, అప్పలరాజు ,రాంబాబు, వెంకటరమణ, పాల్గొన్నారు.

6న వైసిపి జిల్లా విస్తృత స్థాయి సమావేశం

ప్రజాశక్తి -మునగపాక : వైసిపి జిల్లా విస్తృత స్థాయి సమావేశం ఈనెల6వ తేదీన అనకాపల్లి రింగ్ రోడ్‌లో గల పెంటకోట కన్వెన్షన్ హాల్‌లో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ తెలిపారు. స్థానిక బొడ్డేడ క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ సమావేశానికి వైసీపీ ఉత్తరాంధ్ర జిల్లాల సమన్వయకర్త, రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి, ఉప ముఖ్యమంత్రి, పార్లమెంట్ అభ్యర్థి బూడు ముత్యాల నాయుడు, పార్లమెంటు సభ్యురాలు బివి సత్యవతి, మంత్రి గుడివాడ అమర్నాథ్, జిల్లాలోని ముఖ్య నాయకులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సమావేశానికి జిల్లా, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో దాసరి అప్పారావు, మద్దాల వీరు నాయుడు, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

డివిఆర్ ఫౌండేషన్ నుండి పెంఛన్ పంపిణీ

ప్రజాశక్తి-కశింకోట : కశింకోట మండలం చింతలపాలెం గ్రామంలో తెలుగు దేశం పార్టీ కార్యకర్త అయిన బొద్దురి వెంకటరావుకు కుడికాలు కుడి చేయి రాక బెడ్‌పై ఉండడంతో ఆ విషయాన్ని టిడిపి నాయకులు దాడి రత్నాకర్ దృష్టికి తీసుకొచ్చారు. దీనికి స్పందించిన దాడి రత్నాకర్ గురువారం వెంకటరావు భార్య భాగ్యలక్ష్మి కుమార్తె పూజిత కుటుంబం సభ్యులను పరామర్శించారు. దాడి వీరభద్రరావు ఫౌండేషన్ ద్వారా రూ.3050 పెన్షన్ రూపంలో అందజేశారు. ప్రతినెలా నెలకు రూ.3,050 పెన్షన్ రూపంలో అందజేస్తామని రత్నాకర్ తెలిపారు వెంకట్రావు కుమార్తెను ఎంతవరకు చదువుకుంటే అంతవరకు చదివిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వేగి దొరబాబు, కళ్యాణి, మాజీ సర్పంచ్ కర్రి దుర్గ నాయుడు, జెర్రిపోతుల నూకునాయుడు, వైస్ ప్రెసిడెంట్ బల్లా అపలకుండ, తెరపల్లి శ్రీనివాసరావు, తెరపల్లి నాగరాజు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పింఛను ఇస్తున్న దాడి రత్నాకర్

జనసేనలో చేరిన వైసిపి నాయకులు

జనసేనలో చేరిన వారితో పెందుర్తి అభ్యర్థి పంచకర్ల రమేష్‌బాబు

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని అధికార వైసీపీ నుండి పలువురు నేతలు జనసేన పార్టీలో చేరారు. మండలంలోని గోటివాడ దరి ఉన్న బిఎస్ఎన్ డేస్టినేషన్ ఫంక్షన్ హాల్‌లో గురువారం జరిగిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ-1 ఝాన్సీ లక్ష్మీరాణి, రాము దంపతులు, గోటివాడ సర్పంచ్ సాలాపు మీనా, వెంకటేశ్వరరావు దంపతులు, తవ్వవానిపాలెం సర్పంచ్ బోకం స్వామి నాయుడు, వార్డు సభ్యులు, వైసిపి మహిళ అధ్యక్షురాలు బంతికోళ్ల పద్మ, ఆరిపాక మాజీ ఎంపీటీసీ శరగడం ధనలక్ష్మి అప్పల నాయుడు దంపతులు, నారపాడు కో-ఆప్షన్ సభ్యులు గొర్లి నూకరాజు, పరవాడ మాజీ జడ్పిటిసి బొద్దపు వెంకటరమణ, గొర్లివానిపాలెం నాయకులు గొర్లి కుమార్, కోటాన వెంకటరమణ, గొర్లి ప్రసాద్ తదితరులు జనసేనలో చేరారు. వీరికి పెందుర్తి ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి పంచకర్ల రమేష్‌బాబు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఇందల వెంకటరమణ, బలిరెడ్డి అప్పారావు, గండి దుర్గాప్రసాద్, కర్రి కనకరాజు, టిడిపి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

వైసిపి నుండి టిడిపిలో చేరిక

ప్రజాశక్తి అచ్యుతాపురం

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన అచ్యుతాపురం మండలంలోని పలువురు నాయకులు, కార్యకర్తలు గురువారం టిడిపి పాలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు సమక్షంలో టిడిపి పార్టీలో చేరారు. ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అచ్యుతాపురం మండల సచివాలయాల కన్వీనర్ రాజాన విజయ్‌కుమార్‌కు అయ్యన్నపాత్రుడు టిడిపి కండువాను వేసి పార్టీలోకి సాదరంగా స్వాగతం పలికారు. విజయ్‌కుమార్‌తో పాటు దిబ్బపాలెం గ్రామ ఉపసర్పంచ్ రాజాన భానుప్రకాష్, వైసిపి నాయకులు అడిగర్ల దేవుడు, లాలం జగదీష్, గండి ప్రసాద్, వాసు, లాలం వెంకట్, రేఖ నాగేష్, రాజాన శివ, మడగల శివ, పంచదారల రమణ, ఎల్ వెంకటరమణ తదితరులు టిడిపిలో చేరారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్, మండల శాఖ అధ్యక్షులు జనపరెడ్డి నరసింహారావు, లాలంకోడూరు మాజీ సర్పంచ్ లాలం సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన వారిని అభినందిస్తున్న అయ్యన్నపాత్రుడు

ఉచిత నేత్ర వైద్య శిబిరం

ప్రజాశక్తి-దేవరాపల్లి : గ్రామంలోని కుమ్మర వీధిలో ఉన్న ఉషోదయ కాన్సెప్ట్ స్కూల్ వద్ద జిల్లా అంధత్వ నివారణ సంస్థ, శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి సహకారంతో ఉషోదయ స్కూల్ చైర్మన్ రమణాజీ ఆధ్యర్యంలో గురువారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 47 మంది కంటి రోగులను పరీక్షలు చేయగా 25 మందికి కంటి ఆపరేషన్ ఎంపిక చేసి శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తరలించారు. కంటి నరాలు చికిత్స కోసం 2, కంటి పై పొర చికిత్స కోసం 1,కంటి నీటి కాసుల చికిత్స కోసం 2,కంటి రెప్పల చికిత్స కోసం 1, చిన్నపిల్లల కంటి చికిత్స కోసం 1, వీరిని ప్రత్యేకంగా ప్రముఖ డాక్టర్లు ఆసుపత్రిలో చికిత్స చేయుట జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది, శంకర్ ఫౌండేషన్ ఆప్తలమిక్ ఆఫీసర్ జాక్సన్, క్యాంపు కో ఆడినేటర్ సిహెచ్ అశ్వని కుమార్, నర్సింగ్ స్టాఫ్ తన్వి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి నాయకుడు బాబు మృతి

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : టిడిపి బుచ్చయ్యపేట సీనియర్ నేత, మాజీ సర్పంచ్ గణపతిరాజు వెంకట పద్మావతి భర్త గణపతిరాజు సన్యాసిరాజు (బాబు)(60) అనారోగ్యంతో విశాఖలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందారు. గురువారం ఉదయం బుచ్చయ్యపేటలో దహన సంస్కారం నిర్వహించారు. చోడవరం టీడీపీ ఇన్‌ఛార్జ్ బత్తుల తాతయ్య బాబు, పలువురు టీడీపీ, వైసీపీ నేతలు సన్యాశిరాజు మృత దేహాన్ని సందర్శించి సంతాపం తెలిపారు. వీరి తండ్రి గణపతిరాజు రాజవర్మ బుచ్చయ్యపేట మండల ప్రథమ అధ్యక్షునిగా పనిచేశారు. బాబు అంతిమయాత్రలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సన్యాసిరాజు (ఫైల్‌ఫొటో)

మాక్ పోలింగ్

ప్రజాశక్తి-కె.కోటపాడు : రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు గురువారం స్థానిక అయ్యన్న ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో మాక్ పోలింగ్ నిర్వహించారు. మండలం విద్యాశాఖ అధికారులు కూనిరెడ్డి సత్యనారాయ, డి.వి.డి.ప్రసాద్ ఆధ్వర్యంలో ఓటర్లు, ఎన్నికల అధికారులు, సిబ్బంది, పోలీసులు, అభ్యర్థుల ఏజెంట్ల వలే అయ్యన్న స్కూల్ విద్యార్థులు ఇవిఎంల ద్వారా పోలింగ్ రోజున వోటు వేసే విధానాన్ని మాక్ పోలింగ్ ద్వారా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అయ్యన్న విద్యాసంస్థల అధినేత డాక్టరు ఖాశీం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కశింకోట : కశింకోట బాలురు హైస్కూల్‌లో మాక్ పోలింగ్ గురువారం ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు ఆచంట రవి, సెక్టార్ ఇంచార్జ్ లావణ్య ఆద్వర్యంలో జరిగింది. ఓటింగ్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, బొడ్డేడ అప్పారావు విద్యార్థులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : బుచ్చయ్యపేట మండలంలోని వడ్డాది, దిబ్బిడి, రాజాం, నీలకంఠాపురం తదితర గ్రామాలలో బుచ్చయ్యపేట ఎస్సై డి ఈశ్వరరావు ఆధ్వర్యంలో భద్రతా బలగాలు గురువారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఈశ్వరరావు మాట్లాడుతూ రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, వివాదాల జోలికి పోకుండా శాంతియుత వాతావరణాన్ని కలిగి ఉండాలని సూచించారు.

ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న బూడి

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని, అంతకాపల్లి పంచాయతీ పరిధి రావులమ్మపాలెం, అంతకావల్లి, ఓమ్మివానిపాలెం గ్రామ ప్రజలు దేవత శ్రీముత్యాలమ్మ తల్లి మారువారం పండుగ మహెూత్సవం సందర్భంగా గురువారం అమ్మవారిని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు దర్శించుకుని పూజలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సబ్బవరపు నారాయణమూర్తి, వైస్ ఎంపీపీ చొక్కాకుల గోవింద, మాజీ ఎంపీపీ సబ్బవరపు ముత్యాలనాయుడు తదితరులు ఆయనను ఘనంగా సత్కరించి అమ్మవారి ఫోటో జ్ఞాపకను బహుకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నబ్బవరపు దేముడుబాబు, ఉపసర్పంచ్ గొర్లి అప్పారావు, రావాడ శ్రీరామ్‌మూర్తి, గొంప రమణ, సిహెచ్ గౌరీశంకర్ , బోకం జగదీష్, జక్కానా శ్రీనివాస్ పాల్గొన్నారు.

రావాడ మాజీ సర్పంచ్ కోన మృతి

ప్రజాశక్తి -పరవాడ : వైసిపి మండల అధ్యక్షులు కొన రామారావు మాతృమూర్తి, రావాడ మాజీ సర్పంచ్ కోన సూర్యనారాయణమ్మ బుధవారం అకాల మృతి చెందారు. ఆమె మృతదేహాన్ని గురువారం పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదిప్ రాజ్ సందర్శించి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాస రావు, మండల వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వర రావు, వైసిపి నాయకులు చుక్క రాము నాయుడు, వెన్నెల సన్యాసిరావు, రావాడ ఎక్స్ ఎంపీటీసీ కావాలి రాజు, కావలి వాసు, పల్లా గోవింద్, దాసరి వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తదితరులు

కాలనీలో కానరాని సౌకర్యాలు

-తాగునీరు, రోడ్డు సౌకర్యం లేక అవస్థలు

ప్రజాశక్తి -కోటవురట్ల: మండలంలోని పాములవాక గ్రామంలో నిర్మిస్తున్న ప్రభుత్వ కాలనీలో మౌలిక వసతులు లేక లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు. గ్రామంలో రెండు చోట్ల లేఔట్లు ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా పట్టాలమ్మ తల్లి గుడి వద్ద 60 ఇల్లు మంజూరు కాగా, ప్రభుత్వ పాఠశాల సమీపంలో 31 ఇళ్లతో రెండు కాలనీలో నిర్మాణం చేపడుతున్నారు. కాలనీల వద్దకు వెళ్లేందుకు రోడ్డు నిర్మాణం చేపట్ట లేదు.అదేవిధంగా కాలనీల వద్ద తాగునీటి, రోడ్లు, కాలువలు సక్రమంగా లేవు. దీంతో, లబ్ధిదారులు అవస్థలు పడాల్సిన పరిస్థితి నెలకొంది.

ఈ విషయమై స్థానిక మండల గృహ నిర్మాణ శాఖ ఇంజనీర్ జగదీశ్వరరావును వివరణ కోరగా, తాగునీటి ట్యాంకులు జల జీవిన్ మిషన్ ద్వారా మంజూరు అయ్యాయన్నారు. రోడ్లకు గతంలోనే అంచనాలు రూపొందించామన్నారు. నిర్మాణాలకు ఇబ్బంది లేకుండా రన్నింగ్ వాటర్ అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు.

రోడ్డు లేక కాలనీలో ఇళ్ల మధ్య చేరిన నీరు

నూకాలమ్మ ఆలయం ప్రారంభం

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని చీడిగుమ్మల గ్రామంలో గురువారం నూకాలమ్మ అమ్మవారి ఆలయ ప్రతిష్ట వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్‌కి కృతజ్ఞతలు తెలిపారు. టీటీడీ నిధుల నుంచి ఎమ్మెల్యే రూ. 10 లక్షలు మంజూరు చేయించారని జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సుర్ల అచ్చియ్య నాయుడు (చినబాబు) సర్పంచ్ కాపారపు చిన్నబ్బాయి, ఎంపిటిసి లెక్కల అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ కసిరెడ్డి సత్యనారాయణ, పిఎసిఎస్ అధ్యక్షులు ఇతంశెట్టి రామకృష్ణ, గండి శ్రీను పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న డిఎస్పీ

పోలీస్ స్టేషన్‌లో తనిఖీలు

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని కృష్ణదేవిపేట పోలీస్ స్టేషన్‌ను గురువారం ఉదయం నర్సీపట్నం డిఎస్పీ మోహన్ సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులు తనిఖీ చేశారు. పెండింగ్ కేసులపై స్థానిక ఎస్సై ఉపేంద్రకు సూచనలు అందించారు. గ్రామాల్లో సారా, బెల్ట్ షాపులపై, ఎన్నికల నేపథ్యంలో కేడిపేట చెక్ పోస్టు వద్ద ముమ్మరంగా తనిఖీ చేయాలన్నారు. ఆయన వెంట నర్సీపట్నం రూరల్ సీఐ హరి పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న కార్యదర్శులు

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని మేజర్ పంచాయతీ ఏఎల్ పురంలో గురువారం చలివేంద్రాన్ని పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, రాజేష్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి దృష్ట్యా ఈ చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. పాదచారులు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

అందరి సహకారంతోనే గెలుపు

మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-మాడుగుల: ఆంధ్ర రాష్ట్రాన్ని అభివద్ధి చేయడానికి మహాకూటమి ఏర్పడిందని టిడిపి శాసనసభ అభ్యర్థి పైల ప్రసాద్ అన్నారు. గురువారం మాడుగుల నియోజకవర్గ కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పైలా ప్రసాదరావు మాట్లాడుతూ, పార్టీ గెలుపు కోసం అందర్నీ కలుపుకుంటూ పోతామన్నారు. ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ సోదరులు సీఎం సురేష్ మాట్లాడుతూ, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్‌ను, పైలా ప్రసాదరావును గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ నాయకులు మాట్లాడుతూ కూటమి చీలిక కోసమని వైసీపీ చేస్తున్న అసత్యప్రచారాన్ని ప్రజలు ఎన్నటికీ నమ్మబోరన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు పుట్టా గంగయ్య, శ్రీనివాసరావు, ఉండూరు రాజు, రాయపురెడ్డి కృష్ణ, రొబ్బ మహేష్ పాల్గొన్నారు.

నక్కపల్లి: టిడిపి, జనసేన, ఉమ్మడి అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ కోరారు. మండలంలోని అమలాపురంలో సమావేశం నిర్వహించారు.పాయకరావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వంగలపూడి అనిత, ఎంపీ అభ్యర్థి రమేష్ గెలుపునకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అయినంపూడి అప్పలరాజు, గింజాల లక్ష్మణరావు, గోవిందరావు, శంకరావు, సత్తిబాబు, ఏరిపిల్లి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలు జాగ్రత్తగా ఉండాలి

ప్రజాశక్తి -కోటవురట్ల: ఉపాధి హామీ కూలీలు వేసవి ఎండలతో జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీవో గంగు నాయుడు సూచించారు. గురువారం ఆక్సాహిపేట గ్రామంలో కూలీలకు ఓఆర్ఎస్, మంచినీళ్ల బాటిల్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల వ్యాప్తంగా 24 గ్రామ పంచాయతీలలో ఉపాధి హామీ పనులు జరుగుతున్నాయని, కూలీలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చేస్తున్నామన్నారు. మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని కూలీలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఇస్తున్న ఎపిఒ

ఏజెన్సీలో వైద్య బృందం పర్యటన

ప్రజాశక్తి-పాడేరు: మండలంలోని చింతలవీధి ఆరోగ్య ఉపకేంద్రాన్ని జాతీయ క్వాలిటీ ఎస్యూరెన్స్ హెల్త్ టీం గురువారం సందర్శించింది. ఈ సందర్భంగా బృందం సభ్యులు, వైద్యులు శ్రీధర్ సుబ్రహ్మణ్యం, సంతోష్ బాబులు ఆరోగ్య ఉప కేంద్రం లో (మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్) ద్వారా సబ్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రజలకు అందిస్తున్న ఆరోగ్య సేవా కార్యక్రమాలపై ఆరా తీశారు. క్షేత్రస్థాయిలో ఇంకా ఎటువంటి వైద్య ఆరోగ్య సేవలను ప్రజలకు సంపూర్ణంగా అందించవచ్చు? ఆరోగ్య సేవలు అందించడంలో ఎదురవుతున్న లోపాలను ఎలా సవరించుకోవాలి? వాటి పరిష్కార మార్గాలు సూచించారు. అనంతరం స్థానిక ఏఎన్ఎం, హెల్త్ అసిస్టెంట్స్‌తో మాట్లాడుతూ, మాతా శిశు ఆరోగ్య సేవలు, మలేరియా, డెంగ్యూ వ్యాధి తీవ్రత నివారణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఆశా వర్కర్స్‌తో మాట్లాడుతూ, గ్రామస్థాయిలో ఎటువంటి సేవలు అందిస్తున్నారని, ప్రజలకు ఆ సేవలు ఎలా అందుతున్నాయి ? ప్రజలు సంతృప్తిగా ఉన్నారా లేరా ? అని ఆశ కార్యకర్తలను ప్రశ్నించారు.చిన్న చిన్న పొరపాట్లను సవరించుకొని క్షేత్రస్థాయిలో వైద్య ఆరోగ్య సేవలను మెరుగు పరుచుకోవాలని, క్షేత్రస్థాయిలో ప్రజానీకానికి మంచి ఆరోగ్య సేవలు అందించాలని బృందం సభ్యులు సూచించారు. బృందం వెంట మినుములూరు వైద్యాధికారి సాయిశ్రీ, హెల్త్ అసిస్టెంట్ శెట్టి నాగరాజు ఉన్నారు.

వైద్యులు, సిబ్బందితో వైద్య బృందం సభ్యులు

మాట్లాడుతున్న ప్రభాకర్ రావు

పింఛన్‌దారులకు ఇబ్బంది లేకుండా చర్యలు

ప్రజాశక్తి- నక్కపల్లి:పింఛన్ దారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పింఛన్లు పంపిణీ చేయాలని మండల ప్రత్యేక అధికారి ప్రభాకర్‌రావు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఏవో సీతారామరాజు, కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు.సచివాలయాల వద్ద పింఛన్ దారులకు సకాలంలో పింఛన్లు అందజేయాలని సూచించారు. సచివాలయాల వద్ద తాగునీటిని అందుబాటులో ఉంచాలని, టెంట్లు ఏర్పాటు చేయాలన్నారు. నడవలేని స్థితిలో ఉన్న వృద్ధులు, వికలాంగులకు వారి ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్ అందజేయాలని సూచించారు. పలు సచివాలయాలను సందర్శించి, పింఛన్ పంపిణీ జరుగుతున్న తీరును పరిశీలించారు.

చీడికాడ:మండలంలో పెన్షన్ దారులందరికీ పెన్షన్ అందజేయడం జరుగుతుందని ఎంపీడీవో ఉమామహేశ్వరి తెలిపారు. మండలంలోని పలు సచివాలయాల్లో పింఛన్ల పంపిణీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె పంచాయితీ కార్యదర్శులతో మాట్లాడుతూ, కార్యదర్శులు అందరూ బాధ్యతగా ప్రతి ఒక్కరికి పెన్షన్లు అందించాలన్నారు. సమయ పాలన పాటిస్తే పెన్షన్ దారులు ఇబ్బందులు పడతారని, మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరికి పెన్షన్ లను అందజేయాలని ఆమె సూచించారు. ఎండలు మండుతున్న వేళ పింఛనుదారులకు ఇబ్బందులు పెట్టకుండా అందజేయాలన్నారు.

పింఛను పంపిణీ చేస్తున్న ఎంపిడిఒ

సకాలంలో పంపిణీ చేయాలి

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని సాలిక మల్లవరం గ్రామంలో జరుగుతున్న పింఛన్ల పంపిణీ ప్రక్రియను మండల అభివృద్ధి అధికారి రత్నకుమారి గురువారం పరిశీలించారు. పింఛన్ దారులకు పింఛన్లను సక్రమంగా అందేటట్లు చూడాలని పంచాయతీ కార్యదర్శి రఘురాంకు, వెల్ఫేర్ సిబ్బంది శేఖర్ ను ఆదేశించారు. ఎవరైనా నడవలేని పరిస్థితుల్లో ఉన్న వారి ఇళ్లకు వెళ్లి పింఛన్ అందించాలని సూచించారు.

సరిగా లేని రహదారి

ఈ దారిన వెళ్లేదెలా..

ప్రజాశక్తి -కోటవురట్ల: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల సమీపంలో ఇటీవల గ్రామీణ నీటి సరఫరా అధికారులు గడపగడపకు మన ప్రభుత్వం నిధులతో నిర్మించిన కాలువపై వేసిన కాంక్రీట్ పనులకు ఇరువైపులా అప్రోచ్ రోడ్డు సక్రమంగా ఏర్పాటు చేయక పోవడంతో పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థులు ప్రమాదాల బారిన పడుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయంలో ఈ ప్రాంతంలో తిరిగే రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి తక్షణమే అప్రోచ్ రోడ్డు సక్రమంగా ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

వాలంటీర్లు మూకుమ్మడి రాజీనామా

ప్రజాశక్తి-అనకాపల్లిడెస్క్:నర్సీపట్నం మున్సిపాలిటీలో గురువారం 290 మంది వాలంటీర్లు మూకుమ్మడి రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామాలను మున్సిపల్ కమిషనర్ రవిబాబుకు అందజేశారు.

నర్సీపట్నం మండలంలో 12 పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న 150 మంది వాలంటీర్లు కూడా రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ జాన్ లింకన్‌కి రాజీనామాలను సమర్పించాలన్నారు.

గొలుగొండ:గొలుగొండ మండలం గొలుగొండ పంచాయితీలో 20 మంది, సిహెచ్.నాగాపురంలో 12 మంది గ్రామ వాలంటీర్లు గురువారం రాజీనామా చేశారు. ఈ మేరకు ఎంపిడిఒ రత్నకుమారికి రాజీనామాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతిపక్షాలు ఇబ్బందులకు గురి చేయడంతో రాజీనామాలు చేస్తున్నట్లు తెలిపారు. తమ రాజీనామాలను ఆమోదించాలని కోరారు.

దేవరాపల్లి : మండలంలోని బి.కింతడ గ్రామపంచాయతీ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న 13 మంది గ్రామ వాలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామా చేశారు. ఈ మేరకు గురువారం రాజీనామా పత్రాలను గ్రామ కార్యదర్శికి అందజేశారు. గత ఐదేళ్లగా ప్రజలకు అనేక సేవలు అందిస్తున్న తమను ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న అవమానాలు, అవహేళనలు భరించలేక ఈ రాజీనామాలు చేస్తున్నట్లు వారు తెలిపారు. తమ రాజీనామాను ఆమోదించాలని వాలంటీర్లు కోరారు.

గొలుగొండలో రాజీనామా లేఖను అందిస్తున్న వాలంటీర్లు

పింఛన్ల పంపిణీలో నిర్లక్ష్యం

ప్రజాశక్తి -కోటవురట్ల:వృద్ధులకు, వితంతువులకు ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్లు అందజేయడంలో ఇబ్బంది ఏమిటని జనసేన పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ ప్రశ్నించారు. నాలుగు రోజులు కావస్తున్నా నేటికీ పింఛన్లు అందజేయకపోవడం ప్రభుత్వ వైఫల్యమేనని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీలపై నెపం వేసేందుకే ప్రభుత్వం కుంటి సాకులు చెబుతుందన్నారు రెవెన్యూ ఉపాధ్యాయులను గతంలో ప్రభుత్వం సినిమా హాల్ వద్ద, బ్రాందీ షాపుల వద్ద డ్యూటీలు వేసిన ఘనత ఈ ప్రభుత్వానిది కాదా అన్నారు.ఇదిలా ఉండగా మండల వ్యాప్తంగా గురువారం నాటికి సుమారు 85 శాతం పింఛన్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. 19 సచివాలయాలకుగాను దాదాపు 40వెల్ఫేర్ విలేజ్ లకు సిబ్బంది పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు గ్రామీణ విస్తరణ అధికారి స్వామి నాయుడు తెలిపారు. పింఛన్దారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని లింగాపురం సచివాలయం పరిధిలో అత్యధికంగా గ్రామాలు ఉండటంతో జాప్యం జరుగుతుందన్నారు.

మాట్లాడుతున్న ఆచార్య నరసింహరావు

ఉన్నతాశయంతో ముందుకు సాగితే విజయం

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ : విద్యార్థులు నిరాశ నిస్పృహలను విడనాడి ఉన్నతాశయంతో ముందుకు సాగితే జీవితంలో విజయం సాధించవచ్చని ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎ.నరసింహారావు పిలుపునిచ్చారు. గురువారం ఎయు తెలుగు విభాగంలో తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షతన ఎంఎ చివరి సంవత్సరం స్నాతకోత్తర విద్యార్థుల వీడ్కోలు సభలో నరసింహారావు మాట్లాడుతూ తెలుగు విభాగ ఆచార్యులు సాహిత్య విలువలతో పాటు మానవీయ, నైతిక విలువలతో కూడిన బోధన సాగిస్తూ సమాజాభివృద్ధికి మానవ వనరుల పురోభివృద్ధికి దోహదపడడం అభినందనీయమని కొనియాడారు. విద్యార్థి దశ క్లిష్టతరమైనదని ఈ సమయంలోనే అనేక వ్యసనాలకు ఆకర్షితులై పెడదోవ పట్టే అవకాశం ఉందని, వాటి దరికి చేరకుండా ఉన్నతవిద్యను అభ్యసించి తల్లిదండ్రులకు, విద్యాసంస్థలకు పేరు తేవాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ ఆచార్యులు జి యోహాన్ బాబు, ఆచార్య వెలమల సిమ్మన్న, డాక్టర్ అయ్యగారి సీతారత్నం, డాక్టర్ బూసి వెంకటస్వామి, డాక్టర్ కట్టెపోగు రత్నశేఖర్, డాక్టర్ పెండ్యాల లావణ్య, ఆతుకూరి వెంకటేశ్వర్లు, పరిశోధక, స్నాతకోత్తర విద్యార్థులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికలొస్తే అయ్యన్నకు పండగే

ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

ప్రజాశక్తి-అనకాపల్లిడెస్క్:ఎన్నికలు వచ్చినప్పుడల్లా మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడుకు పండగేనని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ విమర్శించారు. గురువారం నర్సీపట్నంలోని పాత్రికేయులకు ఒక వీడియోను విడుదల చేశారు. మరో ఆరు నెలల్లో ఎన్నికలు వస్తున్నాయంటే తన కుమారుడికే ఎంపీ టికెట్ ఇవ్వాలని అంటారని, తీరా టికెట్ పొంది ఇక్కడకు పోటీ చేయడానికి వచ్చిన వారి వద్ద డబ్బులు లాక్కుంటారన్నారు.గతంలో నూకారపు సూర్యప్రకాష్, ఆ తర్వాత అవంతి శ్రీనివాసరావు వద్ద ఇప్పుడు సీఎం రమేష్ వద్ద డబ్బులు లాగేశారన్నారు. ఎన్నికలు వస్తే

అయ్యన్నపాత్రుడుకు డబ్బులు మిగులుతాయి తప్పా ఖర్చు అవదని ఇది అందరికి తెలసన్నారు. గతంలో ఈస్ట్ గోదావరి నుంచి నోటీసులు ఇవ్వడానికి పోలీసులు వస్తే పిల్లిలా దక్కున్నారన్నారు. హైదరాబాద్‌లో అయ్యన్న తనయుడు ఇంటికి పోలీసులు వెళితే ఆయన కూడా గోడ దూకి పారిపోయారని విమర్శించారు. 40 రోజుల తర్వాత అయ్యన్న కుటుంబాన్ని నర్సీపట్నం నియోజకవర్గ ప్రజలు తరిమి తరిమి కొడతారన్నారు.

ఘనంగా నూకాంబిక ఉత్సవం

ప్రజాశక్తి -రోలుగుంట:మండలంలోని కొవ్వూరు, కె.నాయుడుపాలెం, వడ్డిపలో ఘనంగా నూకాంబిక ఉత్సవం నిర్వహించారు. ఈ మూడు గ్రామాల్లో కొత్త అమావాస్యకు ఐదు రోజుల ముందుగా నిర్వహించడం ఆనవాయితీ. ఈ ఉత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కొవ్వూరు నూకాలతల్లి గుడి వద్ద అన్నసమారాధన నిర్వహించారు.

నమస్కరిస్తున్న ఎంవివి

భీమిలి ప్రజల నుంచి అనూహ్య స్పందన : గంటా

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : భీమిలి కూటమి అభ్యర్థిగా ప్రకటించిన అనంతరం ఆనందపురం, పద్మనాభం, భీమిలి మండలాల నుంచి అనూహ్య స్పందన లభిస్తోందని టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు తెలిపారు. ఎంవిపి కాలనీలోని ఆయన నివాసంలో గురువారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆనందపురం మండలం తనకు కలిసి వచ్చే ప్రాంతమని ముగ్గురు సర్పంచులు, వార్డు సభ్యులు, సుమారు 200 మంది టిడిపిలో చేరారని తెలిపారు. 2019లో జగన్మోహన్‌రెడ్డి ఒక చాన్స్ అడిగితే ఆ మాయలో పడి రాష్ట్రంలో 151 స్థానాలు ఇచ్చారని, ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ప్రజా వేదిక కూల్చివేతతో విధ్వంసం ప్రారంభించారని ఆరోపించారు. రాష్ట్రంలో అభివృద్ధి లేదని, పరిశ్రమలు రాలేదని పేర్కొన్నారు. సంపద సృష్టించకుండా సంక్షేమం అమలు చేయడం కరెక్ట్ కాదన్నారు. ఆనందపురం మండలం రామవరం గ్రామ సర్పంచ్ యర్రా రాజు, వైస్ సర్పంచ్ అగరపు రమణ, మాజీ సర్పంచ్ అగరపు గంగరాజు, కోలవానిపాలెం గ్రామ సర్పంచ్ పప్పుల సోములమ్మ మాజీ సర్పంచ్ కట్టమూరి సోమునాయుడు, పప్పుల శ్రీకాంత్, గండ్రెడ్డి అప్పలరాజు, కనమాం గ్రామ సర్పంచ్ ఆబోతు

మాట్లాడుతున్న గంటా శ్రీనివాసరావు

అప్పలరాము, వైస్ సర్పంచ్ బంక సూరి, మాజీ కో-ఆపరేటివ్ ప్రెసిడెంట్ యర్రా అప్పారావు, ఆబోతు గోవిందు, గనిశెట్టి నూకరాజు, ఎర్ర రవీంద్రబాబు తదితర సుమారు 200 మంది గంటా శ్రీనివాసరావు సమక్షంలో ఎంవిపి కాలనీలోని ఆయన నివాసంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరు గతంలో వైసిపికి పనిచేశారు. ఈ కార్యక్రమంలో విజయ్‌బాబు పాల్గొన్నారు.

ఎంవివి పాదయాత్ర

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ : జివిఎంసి 17వ వార్డు పరిధి ఎంవిపి.కాలనీ సెక్టార్-5లో తూర్పు నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవివి.సత్యనారాయణ గురువారం 81వ రోజు పాదయాత్ర కొనసాగించారు. వార్డు కార్పొరేటర్ గేదెల లావణ్య నాగరాజు ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంవివి.సత్యనారాయణ మాట్లాడుతూ, సంక్షేమ పథకాల స్ఫూర్తి ప్రదాత జగన్మోహన్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి అనుబంధ సంఘాల నాయకులు, మహిళలు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ప్రత్యేక సెల్ మొబైల్ నెంబరు మార్పు

ప్రజాశక్తి-విశాఖపట్నం : వేసవికాలం దృష్ట్యా జివిఎంసి పరిధిలో తాగునీటి సమస్యలపై టిపిసర్ కాంప్లెక్స్ నీటి సరఫరా విభాగంలో ఇప్పటికే ఏర్పాటుచేసిన మొబైల్ నెంబరును మార్చినట్లు జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా, నగరంలో తాగునీటి సరఫరాలో కలుగు పలు అంతరాయాలు, పైప్ లైన్ లీకులు, బోర్ వెల్స్ మరమ్మతులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ఉన్న మొబైల్ నంబరు 9154109160ను అనివార్య కారణాల వల్ల సవరిస్తూ, దానికి బదులుగా 9154109610 మొబైల్ నెంబరును ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు, 24 గంటలు పనిచేసే ల్యాండ్ లైన్ ఫోన్ నంబర్ 0891-2746672కు ఫోన్ ద్వారా సంప్రదించాలని సూచించారు. కావున, తాగునీటి సమస్యలపై ఈ నెంబర్‌కు ఫిర్యాదులు చేయాలని కోరారు.

గెలిపిస్తే చట్టసభల్లో గళం వినిపిస్తాం

ప్రజాశక్తి- డుంబ్రిగుడ: నిత్యం ప్రజా సమస్యల కోసం పోరాడుతున్న సిపిఎం అరకు పార్లమెంట్, అసెంబ్లీ అభ్యర్థులను భారీ మెజార్టీతో అనంతగిరి జెడ్పిటిసి దీసరి గంగరాజు పిలుపునిచ్చారు.మండలంలోని గసభ పంచాయితీ మెర్రిగూడలో ఆ పంచాయితీ సిపిఎం సర్పంచ్ పి.సునీత, మాజీ సర్పంచ్ పి.సురేష్ కుమార్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అనంతగిరి జెడ్పిటిసి దీసరి గంగరాజు మాట్లాడుతూ, సిపిఎం ఎప్పుడూ గిరిజన సమస్యల కోసం నిత్యం పోరాడుతుందన్నారు. చట్టసభల్లో గిరిజనుల పక్షాన గొంతెత్తే సిపిఎం అభ్యర్థులను గెలిపించాలన్నారు.అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అటవీ భూములను దారాదత్తం చేసి ఏజెన్సీ గిరిజన ప్రాంతాలలో హైడ్రో పవర్ ప్లాంట్ ప్రాజెక్టులను పెట్టడానికి కుటిల ప్రయత్నాలు సాగిస్తున్నాయని తెలిపారు. సిపిఎం గిరిజనుల పక్షాన పోరాడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సుంకరమెట్ట పంచాయతీ సిపిఎం సర్పంచ్ చిన్నారావు, మండల ప్రధాన కార్యదర్శి ఎస్ పోతురాజు, నాయకులు టి సూర్యనారాయణ, పి సత్యనారాయణ, వార్డు సభ్యులు దొరబాబు, రాజ్ కుమార్, నాయకులు పి భాస్కరరావు, వి శివ, నారాజి సురేష్ బాబు, హరీష్, దేవా, అధిక సంఖ్యలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

ర్యాలీ చేపడుతున్న జెడ్‌పిటిసి గంగరాజు, నాయకులు

మానసికంగా దెబ్బతీయాలని చూస్తే సహించం

ప్రజాశక్తి-ఉక్కునగరం (విశాఖపట్నం) కార్మికులను ఆర్థికంగా, మానసికంగా దెబ్బతీసి పోరాటాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తున్న స్టీల్‌ప్లాంట్ యాజమాన్య కుట్రలను తిప్పికొడతామని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు స్పష్టంచేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి 1148వ రోజుకు చేరుకుంది. దీక్షా శిబిరంలో స్టీల్‌ప్లాంట్ ఎస్ఎంఎస్ విభాగ కార్మికులు కూర్చున్నారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ నాయకులు శ్రీనివాసరావు, డి.ఆదినారాయణ మాట్లాడుతూ, గతంలో ఎప్పుడూ స్టీల్‌ప్లాంట్ కార్మికులకు వేతనాల జాప్యం జరగలేదన్నారు. ఇటీవల కాలంలో ప్రతి నెలా వేతనాలు చెల్లించడంలో యాజమాన్యం అలసత్వం వహించడం తీవ్ర ఆందోళనకరమని అన్నారు.